# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | శనివారం, 13 - ఏప్రిల్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 276 | పేజీలు 08 | వెల : 6/-


## వరంగల్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా మారేపల్లి సుధీర్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



వరంగల్ బిఆర్ఎస్ లోక్‌సభ అభ్యర్థిగా హన్మకొండ జిల్లా పరిషత్ ఛైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ పేరును పార్టీ అధినేత కెసిఆర్ ప్రకటించారు. హన్మకొండ జిల్లా వాసి, మాదిగ సామాజికవర్గానికి చెందిన సుధీర్ కుమార్ హన్మకొండ జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. 2001 నుంచి తెలంగాణ ఉద్యమకారుడిగా ఉన్నారు. పార్టీకి విధేయుడిగా, అధినేతతో కలిసి పని చేస్తున్న సుధీర్ కుమార్ సరైన అభ్యర్థిగా ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ ముఖ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. నేతలతో చర్చించి వారి సలహాలు, సూచనల మేరకు సుధీర్ కుమార్ అభ్యర్థిత్వాన్ని కెసిఆర్ ఖరారు చేసి ప్రకటించారు. కడియం కావ్య పోటీ నుంచి తప్పుకోవడంతో బిఆర్ఎస్ మరో అభ్యర్థిని ఖరారు చేయాల్సి వచ్చింది. సుధీర్ కుమార్‌తో పాటు పలువురి పేర్లు తెరపైకి వచ్చాయి. మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య పేరు కూడా చర్చకు వచ్చింది. శుక్రవారం వరంగల్ జిల్లా బిఆర్ఎస్ నేతలతో సమావేశమైన కెసిఆర్, అందరితో చర్చించి వరంగల్ లోక్‌సభ స్థానానికి పార్టీ అభ్యర్థిగా సుధీర్ కుమార్ పేరును ప్రకటించారు.

## జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా వస్తుంది

### ప్రధాని నరేంద్ర మోడీ



న్యూఢిల్లీ : కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా వస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఇక్కడ అసెంబ్లీ ఎన్నికలు కూడా జరగనున్నాయని తెలిపారు. లోక్‌సభ ఎన్నికలు-2024లో భాగంగా శుక్రవారం ఉధంపూర్‌లో బీజేపీ నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో మోడీ పాల్గొన్నారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌కు స్టార్ క్యాంపెయినర్‌గా ప్రధాని మోడీ ప్రసంగించారు. "నాపై విశ్వాసం ఉంచితే 60 ఏళ్లుగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని మాట ఇచ్చాను. జమ్ము కాశ్మీర్‌లో అమ్మలు, అక్కాచెల్లెళ్లకు గౌరవం లభిస్తుందని హామీ ఇచ్చాను. పేదలు రోజుకు రెండు పూటల ఆహారం కోసం బాధపడకూడదని వాగ్దానం చేశాను. జమ్మూ కాశ్మీర్‌లోని లక్షలాది కుటుంబాలు రాబోయే 5 ఏళ్లపాటు ఉచిత రేషన్ పొందుతాయని వాగ్దానం చేస్తున్నాను" అని మోడీ హామీ ఇచ్చారు.

## మూడో దశ నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

### 12 రాష్ట్రాలు. కేంద్ర పాలిత ప్రాంతాల్లో



న్యూఢిల్లీ : లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల మూడో దశకు నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. 12 రాష్ట్రాల్లోని 94 నియోజకవర్గాల్లో మే 7న జరగనున్న మూడో దశ లోక్‌సభ ఎన్నికలకు రాష్ట్రపతి తరపున ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత ప్రక్రియ ప్రారంభమైంది. ఈ దశలో నామినేషన్ల దాఖలుకు ఏప్రిల్ 19 చివరి తేదీ. అలాగే మధ్యప్రదేశ్ లోని బేతుల్ నియోజకవర్గంలో వాయిదా పడిన ఎన్నికల కోసం విడిగా మరొక నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఎలక్షన్ కమిషన్ తెలిపింది. బేతుల్ నియోజకవర్గంలో రెండో దశలో ఏప్రిల్ 26న పోలింగ్ జరగాల్సి ఉండగా ఇక్కడ బీఎస్పీ అభ్యర్థి మరణంతో ఎన్నికలు వాయిదా వేశారు. గుర్తింపు పొందిన జాతీయ లేదా రాష్ట్ర పార్టీ అభ్యర్థి ఎన్నికలకు ముందు మరణిస్తే ఆ పార్టీ తాజా అభ్యర్థిని గుర్తించి రంగంలోకి దింపేందు కోసం ఎన్నికలను వాయిదా వేస్తారు. మూడవ దశలో అస్సాం, బీహార్, ఛత్తీస్‌గఢ్, దాద్రా నగర్ హవేలీ, డామన్ డయ్యూ, గోవా, గుజరాత్, జమ్మూ కశ్మీర్, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్నాయి. దేశవ్యాప్తంగా లోక్‌సభ సార్వత్రిక ఎన్నికలు మొత్తం ఏడు దశల్లో ఏప్రిల్ 19న ప్రారంభమై జూన్ 1న ముగుస్తాయి. జూన్ 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.




## కాంగ్రెస్‌లో మరకలున్న లీడర్ల వలసలు..చేరికలు..

## సీబీఐ కస్టడీకి కవిత

- 15న హాజరుపర్చాలి
- రౌస్ అవెన్యూ కోర్టు ఆదేశం
- కేసే తప్పయితే.. చెప్పేదేముంది : కవిత

న్యూఢిల్లీ :



ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టైన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మూడ్రోజుల పాటు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్(సీబీఐ) కస్టడీకి అనుమతిస్తూ రౌస్ అవెన్యూ కోర్టు ఉత్తర్వులు వెలు వరించింది. ఈనెల 14 వరకు సీబీఐ కస్టడీకి అప్పగించిన కోర్టు, 15న ఉదయం 10 గంటలకు తిరిగి కవితను కోర్టులో హాజరు పరచాలని ఆదేశించింది. కవిత విచారణకు సహకరించనందున ఆమె నుంచి కీలక సమాధానాలు రాబట్టేందుకు ఐదు రోజులు సీబీఐ కస్టడీకి ఇవ్వాలని కోరగా కేవలం మూడు రోజుల కస్టడీకి అనుమతిస్తున్నట్లు స్పష్టం చేసింది. అలాగే సీబీఐ కస్టడీలో ప్రతి రోజు సాయంత్రం ఆరు నుంచి ఏడు గంటల వరకు కుటుంబ

మిగతా 7లో..

## ట్రేడ్ లైసెన్సులు రద్దు చేస్తాం

- రైతులను మోసగిస్తే లైసెన్సులు రద్దు..
- అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం
- మిల్లర్లు, వ్యాపారులు తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేస్తే ఉపేక్షించేది లేదు
- మిల్లర్లకు కస్టమ్‌మిల్లింగ్ నిలిపివేసి బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలి
- సీఎస్ సహా ఉన్నతాధికారులు కొనుగోళ్లు పర్యవేక్షించాలి
- తాగునీటికి ఎక్కడా ఇబ్బంది ఏర్పడకుండా చూడాలి : సీఎం రేవంత్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రైతులను మోసం చేసే మిల్లర్లు, వ్యాపారుల లైసెన్సులు రద్దు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వ్యవసాయ మార్కెట్‌లో రైతుల నుంచి ధాన్యం తక్కువ ధరకు కొనుగోలు చేస్తే ఎంతటి వారి నైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. రైతు లను గోల్‌మాల్ చేసే మిల్లర్లకు కస్టమ్ మిల్లింగ్ నిలిపివేసి బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని సూచించారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు, మద్దతు ధర, తాగు నీటి సరఫరాపై.. శుక్రవారం సచివాలయంలో పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, సమాచార, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటితో కలిసి సీఎం సమీక్ష నిర్వహించారు.

### ధాన్యాన్ని ఆరబెట్టి మంచి ధర పొందాలి

కొన్ని ప్రాంతాల్లో తేమ ఎక్కువగా ఉందని చెప్పి వ్యాపారులు, మిల్లర్లు ధరలో కోత పెడుతున్న ట్లుగా తమ దృష్టికి వచ్చిందని, అందువల్ల రైతు లు ధాన్యాన్ని మార్కెట్లకు తెచ్చే ముందు ఆర బెట్టాలని సీఎం విజ్ఞప్తి చేశారు. నేరుగా కళ్లాల నుంచి ధాన్యాన్ని మార్కెట్లకు తరలిస్తే తేమ శాతం ఎక్కువగా ఉంటుందని, ఒకట్రెండు రోజులు ధాన్యాన్ని ఆరబెట్టి మంచి ధరపొందా లన్నారు. ధాన్యం ఆరబెట్టేందుకు యార్డుల్లోనే ఏర్పాట్లు చేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ధాన్యం దొంగతనం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

### కొనుగోళ్లను అధికారులు పర్యవేక్షించాలి

'అన్ని జిల్లాల కలెక్టర్లు తమ పరిధిలోని మార్కె ట్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు సజావుగా జరిగేలా చూడాలి. కనీస మద్దతు ధర అమలయ్యేలా చూడాలి. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రి యను రాష్ట్ర స్థాయిలో సీఎస్, పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఏరోజు కారోజు పర్యవేక్షించాలి. తాగునీటి సరఫరాపై ఉమ్మడి జిల్లాల వారీగా నియమితులైన సీనియర్ ఐఏఎస్ అధికారులు, ధాన్యం కొనుగోళ్లను కూడా పర్యవేక్షించాలి. అన్ని మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలి. ఎన్నికల సమయం కావటంతో కొన్నిచోట్ల రాజకీయ లబ్ధి కోసం, ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు తప్పుడు ఫిర్యాదులు, ఉద్దేశ పూర్వక కథనాలు వస్తున్నాయి. అటువంటి వాటిపై వెంటనే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయాలి..' అని సీఎం సూచించారు. ఏ రోజుకారోజు సీఎస్ సారథ్యంలో మిషన్ భగీరథ, మున్సిపల్, ఇరిగేషన్, విద్యుత్తు శాఖ అధికారులు తాగునీటి సరఫరాపై సమీక్ష జరపాలి. జిల్లాలకు ఇన్‌చార్జిలుగా నియమితులైన సీనియర్ ఐఏఎస్‌లు తాగునీటి సమస్య ఉన్న ప్రాంతాలకు వెళ్లి పరిశీలించాలి. జీహెచ్ఎంసీ పరిధిలో తాగునీటి సరఫరాకు ఢోకా లేకుండా, డిమాండ్ మరింత పెరిగినా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి. అవసరమైతే నాగార్జునసాగర్ డెడ్ స్టోరేజీ నుంచి నీటిని హైదరాబాద్‌కు తెచ్చేందుకు తగిన ఏర్పాట్లు చేయాలి. సింగూరు నుంచి నీటి సరఫరా చేసేందుకు సన్నద్ధంగా ఉండాలి. కృష్ణా బేసిన్‌లో నీటి లభ్యత లేనందున ఎగువన నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి తాగునీటిని తెచ్చుకునేలా కర్ణాటక ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలి..' అని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

### ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేవారిపై చర్యలు

%హైదరాబాద్‌లో ఇటీవల సిబ్బంది అత్యుత్సాహంతో ఒకచోట తాగునీటి సరఫరా నిలిచిపోయిన అంశం దృష్టికి రాగా సీఎం వెంటనే స్పందించారు. విచారణ జరిపించి ఉద్దేశ పూర్వకంగా తాగునీటి సరఫరాకు ఆటంకం కల్పించిన వారిని వెంటనే ఉద్యోగాల నుంచి తొలగించాలని ఆదేశించారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే వారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు. అటువంటి ఉద్యోగులపై ఉదాసీనంగా వ్యవహరిస్తే అధికారులపై కూడా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

TIMES OF VARTHA (13-04-24)_times of varha main (13-2).qxd 4/13/2024 5:36 AM Page 2



## బైసాఖి పండుగ సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపులు

### పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



13న సిక్కు సోదరులు బైసాఖి పండుగ సందర్భంగా నగరంలో పలుచోట్ల ట్రాఫిక్ మళ్లింపు ఉంటుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తెలిపారు. సాయంత్రం 5 గంటలకు ఊరేగింపుగా పాములబస్తీ కంతేశ్వర్ రైల్వే కమాన్ గురుద్వారా నుంచి ప్రారంభమై గాజుల్ పేట గురుద్వారా వరకు రాత్రి 10 గంటలకు చేరుకుంటుందన్నారు. ముఖ్యంగా ఈ ఊరేగిం పు నగరంలోని ప్రధాన మార్గాలైన రైల్వే కమాన్, ఎన్.టి.ఆర్. జంక్షన్, రైల్వే స్టేషన్, ఆర్. టి.సి బస్ స్టాండ్, గాంధీ చౌక్, పెద్దబజార్ లక్ష్మీ మెడికల్ నుంచి గాజుల్ పేట్ గురుద్వారా చేరుకుంటుంది. కావున నగర ప్రజలు ఈ విషయాన్ని గమనిస్తు అత్యవసరంగా ఉన్న ప్రయాణాలను వేరే ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వెళ్లవలసిందిగా ఆయన కోరారు.

## ప్రతి ఆరు నెలలకు ఒకసారి బిగ్ జాబ్ మేళా

### నిరుద్యోగ యువతకు ట్రస్ట్, బిజెపి ప్రభుత్వం తరపున అండగా ఉంటుంది

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా

### ధన్పాల్ లక్ష్మీభాయ్, విఠల్ గుప్త చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉచిత మధ్యాహ్న భోజనం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిరుద్యోగ యువత కోసం ప్రతి ఆరు నెలలకోసారి బిగ్ జాబ్ మేళా నిర్వహిస్తామని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖాళీల్వాడిలో గల జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న విద్యార్థులకు శ్రీ ధన్ పాల్ లక్ష్మీభాయ్, విఠల్ గుప్త చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ఆధ్వర్యంలో దాదాపు రెండువందల మందికి ఉచిత మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని అందుబాటులో తెచ్చారు. ఈ సందర్భంగా ధన్పాల్ మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందే నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో అని, నిరుద్యోగులు అంత ఏకమై ఆనాడు తెలంగాణ వస్తే మన కొలువులు మనకు వస్తాయని కొట్లాడి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నారని, కానీ గత ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చేయి చూపి నిరుద్యోగులు ఉరితాళ్లకు ఎలాడాల్సిన పరిస్థితిని చూశామని, ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ ఆయన కోరారు. ఎన్నికల కోడ్ అనంతరం రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్టుగా ఉద్యోగ అవకాశాలు సకాలంలో కల్పించాలని, నిరుద్యోగ భృతి 4000 వేలు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నిరుద్యోగుల తరుపున ఉద్యమం చేపడతాం అని పేర్కొన్నారు. పేద విద్యార్థులకు తన ట్రస్ట్ ద్వారా సేవలు అందించడం తమ అదృష్టంగా భావిస్తున్నా మని, పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న నిరుద్యోగులు ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, భారతదేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని, గొప్ప ప్రయోజకులై తల్లితండ్రులకు, మన జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఆకాంక్షించారు. ఎల్లప్పుడూ తమ ట్రస్ట్, కేంద్రప్రభుత్వం బిజెపి పార్టీ అండగా ఉంటుందని, యువతలో నిరుద్యోగత తగ్గించడం కోసం తన వంతుగా ఆరు నెలలకు ఒకసారి బిగ్ జాబ్ మేళా నిర్వహిస్తామన్నారు. వేసవి కాలంలో ఎండలు మండిపోతుండటంతో గ్రంథాలయంలో కూలర్ ఏర్పాటు చేయాలనీ ఎమ్మెల్యే కు విన్నవించుకోగా వెంటనే స్పందిస్తూ గ్రంథాలయ అధికారికి మాట్లాడి కూలర్లు ఏర్పాటు చేయాలనీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కార్పొరేటర్ ఇల్లేందుల మమత ప్రభాకర్, మఠం పవన్, ఆనంద్, పవన్ ముందడ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరికలు

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండల చిన్నపూర్ గ్రామంలో పలువురు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. భారాసపార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఐదులై గంగారెడ్డి,బి ఆర్ ఎస్ విలేజ్ యూత్ ప్రసిడెంట్ ఐదులై సుమన్, యూత్ వైస్ ప్రసిడెంట్ ఆర్గుల్ సంతోష్, బీజేపీ కార్యకర్త కొలుకుల సాయికుమార్, ఇతరనాయకులు కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం చేరారు. వీరిని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, పొద్దుటూరి వినయ్ రెడ్డి కండువ వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, ఇతర ముఖ్యనాయకులు, యున్నారు.

## ఘనంగా మున్నూరు కాపు సంఘం భవనం ప్రారంభోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ మున్నూరు కాపు తర్ప సంఘం భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం పూజలు చేసి ఘనంగా నిర్వహించారు. తర్పకు చెందిన 67 కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో 5 ఏళ్ల క్రితం సంఘం నిర్మాణ పనులు ప్రారంభించి శుక్రవారం ప్రారంభించుకోవడం జరిగిందని కుల సంఘం పెద్దలు హర్షం వ్యక్తం చేస్తూ తెలిపారు. గత నాలుగు నెలల క్రితం గత ప్రభుత్వం నుండి మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ ఆమెర్ ఐదు లక్షల రూపాయలు నిధులు అందించారని ఈ సందర్భంగా వారికి కుల సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సహకారం అవసరమని ఈ సందర్భంగా కుల సంఘం సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఏషాల రవి, ఏషాల చిన్న పోశెట్టి, కోశాధికారి ఎర్రం పెద్ద లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీపీ, పిసిసి ప్రతినిధి గంగాశంకర్, సిపిఐఎం పార్టీ బోధన్ అసెంబ్లీ నియోజకవర్గ కార్యదర్శి ఏశాల గంగాధర్, ఉద్మీర్ గల్లి మున్నూరు కాపు సంఘం నాయకులు ఉద్మీర్ సాయిలు, రుద్రూర్ మున్నూరు కాపు సంఘం నాయకులు బండారి ముత్తయ్య, కమల గంగాధర్, కమ్మ సంఘం నాయకులు మండవ శ్రీనివాస్, కమ్మరాజు, గాది ప్రవీణ్, ఏషాల చంద్రశేఖర్, యేశాల రాజు, ఏశాల రత్నాకర్, సునీల్, దేఖం సాయిలు, ద్యాకం గంగాధర్, లోలపు ఒడ్డెన్న, తోట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాదాన్ని ఎదిరించి రాజ్యాంగాన్ని రక్షించాలి

### 18న జరిగే జిల్లా సదస్సును విజయవంతం చేయాలని వామపక్షాల పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




మతోన్మాదాన్ని ఎదిరించి రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని వామపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ కార్యాలయంలో జిల్లాలోని వామపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు మాట్లాడుతూ... దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించ వలసిన అవసరం ఎంతైనా ఉందని, ప్రజాస్వామ్యాన్ని చేసే పద్ధతుల్లో బిజెపి కేంద్ర ప్రభుత్వం సిబిఐ, ఈడి, ఇన్కమ్ టాక్స్ తదితర సంస్థలను ఉపయోగించి ప్రతిపక్షాల గొంతు నొక్కటంతో పాటు ప్రజల్లో మత విద్వేషాలను రగిలించి తిరిగి మూడోసారి అధికారంలోకి తామే వస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిజెపికి 370 పైగా స్థానాలు సాధించటంతో పాటు ఎన్డీఏకు 400 పైన స్థానాలు వస్తాయని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే పద్ధతుల్లో మాట్లాడుతున్నారని విమర్శించారు. అందువల్ల ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడంతో పాటు మతోన్మాద శక్తులను నిలువరించాలని అందుకొరకు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈ నెల 18న ప్రెస్ క్లబ్లో జిల్లా సదస్సును నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఈ సదస్సు ద్వారా మతోన్మాద ప్రమాదాన్ని వామపక్ష పార్టీల కార్యకర్తలతో పాటు ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ఉపయోగపడుతుందన్నారు. 18న ఉదయం 11 గంటలకు జరిగే జిల్లా సదస్సులు వామపక్ష పార్టీల కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి. సుధాకర్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ, న్యూ డెమోక్రసీ నాయకులు శివకుమార్, ఎంసిపిఐ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, న్యూ డెమోక్రసీ నాయకులు గంగాధర్, రాజేశ్వర్, సిపిఐ నాయకులు ఓమయ్య, జన్నారపు రాజేశ్వర్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## సర్జరీతో సంబంధం లేకుండా ఐవిల్ ద్వారా గుండె వైద్య చికిత్స

### యశోద హాస్పిటల్ హైటెక్ సిటీలో అందుబాటులోకి నూతన చికిత్స

### మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన ప్రముఖ గుండె వైద్య నిపుణులు రాయుడి గోపి కృష్ణ




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇకనుంచి గుండె సంబంధిత వ్యాధిపై చింతించాల్సిన అవసరం లేదని, ఓపెన్ హార్ట్ సర్జరీతో ఎటువంటి అవసరం లేకుండా ఐవిఎల్ కొత్త పద్ధతి ద్వారా ఐవియుఎస్ సహకారంతో వైద్య చికిత్స అందుబాటులోకి వచ్చిందని హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ రాయుడి గోపికృష్ణ అన్నారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన గూగులోత్ నందు అనే పేషెంట్ కు అరుదైన చికిత్స అందించి సత్ఫలితాలు సాధించామని తెలుపుతూ నగరంలోని నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజామాబాద్ లో గుండె వైద్య నిపుణులుగా ఎన్నో సేవలు అందించామని, ప్రస్తుతం హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ సేవలు అందిస్తున్నానన్నారు. అయితే నిజామాబాద్ జిల్లా కమ్మర్పల్లి మండలం, దమ్మన్నపేట్, అమీర్ నగర్ గ్రామానికి చెందిన గుగులోత్ నందు అనే పేషెంట్ కు గత 10 సంవత్సరాల క్రితం గుండెలో కవాటాలు మూసుకుపోగా హైదరాబాద్ లో బైపాస్ ఆపరేషన్ చేసి మైట్రల్ వాల్ ను అమర్చారని, ప్రస్తుతం తిరిగి నందు అనే పేషెంట్ కు చాతి నొప్పి, ఆయసం, గుండెదడ కలగడం వలన తిరిగి వైద్యులను సంప్రదించగా గుండెలో ఇంతకుముందు అమర్చిన గ్రాఫ్ట్ లు మూసుకుపోవడం, ప్రధాన గుండె రక్తనాళం కూడ మూసుకుపోయినట్లు గుర్తించారని, చాలా మంది డాక్టర్లను సంప్రదించినా మళ్ళీ ఓపెన్ హార్ట్ ఆపరేషన్ అవసరం అని నిర్ధారించాలన్నారు. దీంతో పేషంట్ నందు యశోద హాస్పిటల్, హైటెక్ సిటీలో సంప్రదించారని, అక్కడ సేవకు అందిస్తున్న తనను సంప్రదించగా అతనికి యశోద హాస్పిటల్, హైటెక్ సిటి బ్రాంచీలో ఓపెన్ హార్ట్ ఆపరేషన్ అవసరం లేకుండా ఎల్ఎంసిఏ స్టంట్ ను ఐవిఎల్, ఐవియుఎస్ సహకారంతో అమర్చామని ఆయన వివరించారు. ఈ వైద్య చికిత్స ద్వారా పేషెంట్ నందు సురక్షితంగా ఉన్నాడని తమ చికిత్స కు తగిన ఫలితం దక్కిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ మీడియా సమావేశంలో సిబ్బంది రాజీ రెడ్డి, మధు పాల్గొన్నారు.

## ఉబంటు ట్రస్ట్ ఇండియా ఆధ్వర్యంలో దివ్యంగులకు యూనిఫాంల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఉబంటు ట్రస్ట్ ఇండియా ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ దివ్యాంగ విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ చేశారు. చెర్మెన్ విశ్రాంత (ఐ.ఎ.ఎస్) తొగర్ల చిరంజీవులు ఆదేశాల మేరకు ఉబంటు ట్రస్ట్ ఇండియా కోశాధికారి రిటైడ్ హెడ్ మాస్టర్ దేవగాం రామాచారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉబంటు ట్రస్ట్ ఇండియా చెర్మెన్ తొగర్ల చిరంజీవులు ప్రోత్సాహ సహాయ సహకారాలతో స్నేహ సొసైటి కార్యదర్శి సిద్దయ్య నేతృత్వంలో 70 యునిపాంలు, సివిల్ ద్దుస్తులు విద్యార్థులకు పంపిణి చేయటం ఆయన సంతోషం వ్యక్తం చేశారు. మా ట్రస్టు ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థినీ విద్యార్థులకు దుస్తులు, యునిపాంలు, చలి కాలంలో యాచకులకు దుప్పట్ల పంపిణి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రికన్స్ట్రక్షన్ ప్రిన్సిపల్ ఎస్. జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి, ఉపాధ్యాయులు, మానసిక విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎండాకాలంలో పశులరక్షణపై అవగాహన

### పశువులకు గాలికుంటు నివారణ టీకాలు



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

.మాక్లూర్ మండల గుంజిలిగ్రామంలో 344 పశువులకు పశుసంవర్ధక, పశువైద్య శాఖ ఆధ్వర్యములో, మాక్లూర్ మండల శువైద్య డాక్టర్ కిరణ్ దేశ్ పాండే, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న,గాలికుంటు నివారణ టీకాలు వేశారు.ఈ కారక్రమాన్ని జిల్లా పశువైద్య, పశు వర్ధకాశాఖ అధికారి డాక్టర్ జగన్నాథ చారి, ఆకస్మితంగా తనిఖీ చేశారు. ఈ సందర్భముగా మండలములో ఎన్ని గ్రామాలలో ఎన్నిపశువులకు ఈ ఉచిత గాలికుంటు నివారణ టీకాలు వేశారని, ఇంకా ఎన్నిగ్రామాకాలో వేయాల్సి యున్నదని,పశువు వైద్య డాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు.అలాగే పశువులు కలిగిన రైతులకు, ఎండాకాలంలో పశువుల రక్షణ పై అవగాహన కల్పించారు. పశువులు షేడ్డులో పెంచేవారు, వాటికి ఉక్కపోతే తగలకుండా, గాలి మరాలు, కూలర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే బయట పశువులను మేపేవారు ఉదయం 7 గంటల నుండి 10 గంటల లోపు పశువులకొట్టాల(చావడి)లో నీడచాటున ఉంచాలని, అందుకు వేడియైననీటిని కాకుండా, మామూలు చల్లటి నీటిని పశువులకు త్రాగించాలని అన్నారు. కార్యక్రమములో వీరితోపాటు వినిత విఎల్ఓ, సుదీర్ గోపాలామిత్ర, జైల్ సింగ్, శ్రీను, మహేశ్వరీ, పుష్ప, లక్ష్మి,రైతు బోజేందర్, రైతులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్ను సన్మానించిన ఏబీవీపీ ఇందూరు శాఖ




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఇందూర్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఏబీవీపీ కార్యాలయంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన ఏబీవీపీ పూర్వ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జగన్మోహన్ గౌడ్, ఏబీవీపీ పూర్వ కార్యకర్త పిల్లి శ్రీకాంత్ లైబ్రరీ సెక్రటరీగా ఎన్నికైన సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాంత సంఘటన కార్యదర్శి యమగోని కరుణాకర్, పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు నరేష్, సురేందర్ రెడ్డి, సూర్య కుమార్, శంకర్, జిల్లా కన్వీనర్ దామా సునీల్, ఏబీవీపీ పూర్వ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమటం సందీప్ వివాహానికి హాజరైన బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్

టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా

మోర్తాడ్ మండల కేంద్రంలో ఫంక్షన్ హాల్ లో జరిగిన కమటం సందీప్ వివాహానికి బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ హాజరై వధూవరుల ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మండల కార్యకర్తలు పాల్గొన్నారు



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
13-04-2024



# ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం సేకరణ ప్రక్రియను ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా సజావుగా నిర్వహించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణ తీరుతెన్నులపై శుక్రవారం రాత్రి సెల్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ, ధాన్యం సేకరణ తీరును పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం సేకరించారు, గతేడాది ఇదే సమయానికి ఎంత మేరకు సేకరణ జరిగింది తదితర అంశాలను పరిశీలించాలన్నారు. ఎక్కడైనా సమస్యలు గుర్తిస్తే వెంటనే వాటిని పరిష్కరించాలని సూచించారు. ఎక్కడ కూడా ఏ ఒక్క కేంద్రంలోనూ ధాన్యం కొనుగోళ్లకు ఇబ్బందులు ఏర్పడకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులకు అసౌకర్యం కలుగకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాలన్నారు. ముఖ్యంగా ధాన్యం శుభ్రపరిచే యంత్రాలు (ప్యాడి క్లీనర్లు), గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, తేమ కొలిచే యంత్రాలు సరిపడా అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతులకు త్వరితగతిన బిల్లులు చెల్లించేలా చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం సేకరణలో ఇబ్బందులు నెలకొన్నాయనే ఫిర్యాదులకు ఆస్కారం ఉండకుండా చిత్తశుద్ధితో పని చేయాలని, ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకుండా అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తూ కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సెల్ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ధోతీ కుర్తా.. మెడలో రుద్రాక్ష

### కాశీ ఆలయం వద్ద ఖాకీ డ్రస్సు ఇదే

### యోగి సర్కారు యాగి అన్న అఖిలేష్

**వారణాసి :** ప్రముఖ పుణ్యక్షేత్రం, ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి కాశీ విశ్వనాథుని ఆలయం వద్ద విధులు నిర్వర్తించే పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త డ్రస్ కోడ్ విధించింది. ఇకపై ఇక్కడ సంరక్షక బాధ్యతలలో ఉండే వారు విధిగా భక్తుల సాంప్రదాయక ధోవతి, కుర్తా, ఇందులోనూ కాషాయ వస్త్రాలు ధరించాల్సి ఉంటుంది.మెడలో విధిగా రుద్రాక్ష మాలలు వేసుకోవాలి. ఇటీవల ఈ ఆలయ ప్రాంగణంలో పోలీసులు ధోతీ కుర్తా వస్త్రాలలో కలియతిరగడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చే యాత్రికులు, భక్తులు కంగుతిన్నారు. దీనిపై వారణాసి నగర పోలీసు కమిషనర్ మెహిత్ అగర్వాల్ ఆదేశాలు వెలువరించారు. పోలీసులు ఇక్కడ ఇకపై సాధారణ పోలీసు ఖాకీ దుస్తులలో కాకుండా కేవలం ఈ ధోతీ కుర్తా వస్త్రధారణతోనే విధులు నిర్వర్తించాలని నిర్ణయించినట్లు తెలిపారు.అన్ని విషయాలను , ప్రత్యేకించి ఇక్కడి పరిసరాల పవిత్రత పరిరక్షణను పరిగణనలోకి తీసుకుని ఈ డ్రస్‌కోడ్ అమలులోకి తీసుకువచ్చినట్లు అగర్వాల్ విలేకరులకు తెలిపారు. ఇక్కడికి తరలివచ్చే లక్షలాది మంది యాత్రికులను అదుపాజ్ఞలలో పెట్టేందుకు ఈ పద్ధతిని ఎంచుకున్నారని వివరించారు. ఇక్కడికి వచ్చే వారి మదిలో ప్రశాంతత క్రమంలో వీరికి ఈ డ్రస్‌కోడ్ పెట్టినట్లు తెలిపారు. అంతటా భక్తిభావం ఏర్పడేందుకు, తమ ముందు సాధారణ భక్తుల మాదిరిగా ఉండే పోలీసులకు తమ సాధకబాధకాలు తెలియచేసుకునేందుకు ఈ విధానం ప్రవేశపెట్టామని సమర్థించుకున్నారు. ఇక్కడికి వచ్చే వారికి తమ యాత్ర పట్ల పరిపూర్ణ ప్రశాంతత ఏర్పడేందుకు, ఈ భావనతోనే తిరిగి వెళ్లేందుకు వీలేర్పడుతుందన్నారు. సాధారణంగా ఇక్కడ విధులలో ఉండే పోలీసులు దురుసుగా ఉంటారని, నెట్టివేస్తుంటారని ప్రజల నుంచి తమకు ఫిర్యాదులు అందుతాయని , అయితే ఇప్పుడు పూజారుల మాదిరిగా కన్పించే పోలీసులు వారి పట్ల మర్యాదగా ఉంటారు. పైగా ప్రజలకు కూడా వీరికి తమ బాధలు తెలియచేసుకునేందుకు వీలుంటుందని చెప్పారు. కేవలం కాశీ ఆలయ గర్భగుడి వెలుపలే ఈ ఏర్పాట్లు చేశారు. ఇంతవరకూ ఉన్న ఫిర్యాదుల సమస్య ఇక పరిష్కారం అవుతుందని భావిస్తున్నామని తెలిపారు. యోగి ఆదిత్యానాథ్ ప్రభుత్వ ఆదేశాలతో ఇక్కడ తీసుకున్న నిర్ణయం పట్ల రాజకీయ విమర్శలకు దారితీసింది. ఏ పోలీసు మాన్యువల్ ప్రకారం ఇటువంటి పద్ధతికి దిగారని సమాజ్‌వాది పార్టీ నేత అఖిలేష్ యాదవ్ ప్రశ్నించారు. ఇటువంటి చర్యకు దిగిన వారిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కొత్త పద్ధతిని ఆసరాగా తీసుకుని ఇకపై ఎవరైనా ఈ దుస్తులలో వచ్చి పోలీసులుగా తెలియచేసుకుని లూఠీలకు , మోసాలకు పాల్పడితే ఎవరు బాధ్యత వహిస్తారు. యోగి ప్రభుత్వం జవాబుదారి అవుతుందా? అని నిలదీశారు. రానురాను యోగి సర్కారు తీరు మితిమీరుతోంది. ఇప్పటి నిర్ణయం గర్హనీయం అని వ్యాఖ్యానించారు.

# ఎన్నికల వేళ బిఆర్ఎస్ కు షాక్

## కాంగ్రెస్‌లో చేరిన భీమారం నేతలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలవేళ బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గం భీమారం మండలానికి చెందిన పలువురు బిఆర్ఎస్ మండల నాయకులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంచిర్యాల పట్టణంలోని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో వారికి ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పార్టీ కండువాలు కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ,పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లాల ఓదెలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికను మోసం చేసిన యువకుడు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ప్రేమపేరుతో ఓమైనర్ బాలికను మోసం చేసిన యువకుని ఉదంతం ఎడపల్లి మండలంలో చోటు చేసుకున్న ఘటన వెలుగుచూసింది. నిజామాబాద్ పట్టణంలోని గాజుల్ పేట్ కు చెందిన కాంబ్లే సతీష్ అనే యువకుడికి ఇదివరకే వివాహం అయింది.అతనికి ఇద్దరు పిల్లలు సైతం ఉన్నారు.అయితే ఈవిషయాన్ని దాచిపెట్టి ఎడపల్లి మండలంలోని ఓ గ్రామానికి చెందిన 16ఏండ్ల మైనర్ బాలికతో ప్రేమ పేరుతో దగ్గరయ్యాడు.పెళ్లి చేసుకొంటానని నమ్మించి లొంగదీసుకొన్నాడు.అయితే ఈవిషయం తెలిసిన మైనర్ బాలిక తల్లిదండ్రులు గురువారం ఎడపల్లి పోలీసులకు పిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన పోలీసులు ఆయువకునిపై పోక్సోచట్టం కింద కేసు నమోదు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ముగిసిన నిజామాబాద్

## జిల్లా కబడ్డీ సంఘం కార్యవర్గ సమావేశం

### నివేదిక సమర్పించిన జిల్లా సంఘం కార్యదర్శి ఆంద్యాల లింగయ్య

### మే 5న సర్వసభ్య సమావేశం, నూతన కార్యవర్గం ఎన్నిక

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ జిల్లా కబడ్డీ సంఘ కార్యవర్గ సమావేశం విజయవంతంగా ముగిసింది. అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎం. వీ. సుబ్బారావు అధ్యక్షతన నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని డీఎస్సీ స్విమ్మింగ్ పూల్ ప్రాంగణంలో గల మీటింగ్ హాల్లో ఈ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా పలు తీర్మానాలను చేసి సభ్యులందరి ఏకాభిప్రాయంతో ఆమోదించారు. ముందుగా కార్యదర్శి లింగయ్య తన నివేదికలో గత నాలుగు సంవత్సరాల నుంచి జిల్లా కబడ్డీ క్రీడాకారులు రాష్ట్ర, జాతీయస్థాయిలో సాధించిన విజయాల గురించి వివరించారు. జిల్లా పాలక కార్యవర్గ సభ్యుల ప్రోత్సాహంతోనే ఈ విజయాలను సాధించడం జరిగిందని గుర్తు చేశారు. క్రీడాకారులకు కబడ్డీ సంఘ ప్రతినిధుల, దాతల ప్రోత్సాహం, సహాయ సహకారాలు ఉంటేనే జిల్లా కబడ్డీ రంగంలో క్రీడాకారులు ఉత్సాహంతో విజయాలను సాధిస్తారని కార్యదర్శి తన నివేదికలో తెలిపారు. అదేవిధంగా గత నాలుగు సంవత్సరాల ఆదాయ - వ్యయాల వివరాలను కోశాధికారి సమర్పించగా సభ్యులందరూ చప్పట్లతో ఏకగ్రీవంగా ఆమోదించారు. ఇందులో భాగంగా 2024 మే 5న ఇదే వేదికగా సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి అనంతరం 2024-2028 నూతన కార్యవర్గం కోసం నాలుగు సంవత్సరాల కాల పరిమితికి ఎన్నికలను నిర్వహించేందుకు సభ్యులంతా తీర్మానించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించటానికి గాను ప్రముఖ న్యాయవాది బొబ్బిలి చిన్నారెడ్డిని ఎన్నికల అధికారిగా నియమించనున్నట్లు మీరు మనించారు. ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి వైద్యుడు గోవర్ధన్‌కు పితృవియోగం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



పట్టణంలోని శ్రీపతి నగర్ కు చెందిన ఆర్ఎంపి వైద్యుడు గోనె గోవర్ధన్ తండ్రి రామయ్య గురువారం మృతి చెందాడు. శుక్రవారం పట్టణంలోని గోవర్ధన్ నివాసంలో ఆర్ఎంపి, పిఎంపి ల అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు కట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంద తిరుమల్ రెడ్డి, పైడిమల్ల నర్సింగ్ లు గోవర్ధన్ ను, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, అనంతరం నిర్వహించిన అంత్యక్రియల్లో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా గోవర్ధన్ కుటుంబానికి పలువురు ఆర్ఎంపీలు, పట్టణ ప్రముఖులు,కాలనీ వాసులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# బిజెపి కార్యకర్తల సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని మండల బిజెపి అధ్యక్షులు రమేష్ చెప్పారు. మండలంలోని జంగంపల్లి గ్రామంలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బీవీ పటేల్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ బిజెపి అధ్యక్షులు తిరుమలేష్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# సీనియర్ ఇంటర్ జోన్ నేషనల్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్‌కు జిల్లా క్రీడాకారులు

### జట్టు సభ్యుల్లో రాణి, మమతా, వినయ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



సీనియర్ ఇంటర్ జోన్ నేషనల్ లెవెల్ సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ కు జిల్లా క్రీడాకారులు ఎంపికయ్యారు. గత జనవరి 12 నుంచి 14 వరకు తెలంగాణ రాష్ట్రం లోని జనగాం జిల్లాలో జరిగిన సీనియర్ సౌత్ జోన్ సాఫ్ట్ బాల్ పోటీలలో జిల్లా క్రీడాకారులు మహిళల విభాగంలో లకావత్ రాణి, గూగులొత్ మమత, పురుషుల విభాగంలో గుండా వినయ్ పాల్గొని రాష్ట్ర జట్టు విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించి సౌత్ జోన్ ప్రాబబుల్స్ జట్టుకు ఎంపికయ్యారు. గత వారం రోజులుగా తమిళనాడు రాష్ట్రంలోని సేలంలో జరిగిన సన్నద్ధ శిబిరంలో సైతం అద్భుత ప్రతిభ కనబరిచి సీనియర్ సౌత్ జోన్ తుది జట్టు జాబితాలో చోటు సాధించారు. దీంతో ఈనెల 13 నుంచి 14 వరకు తమిళనాడు రాష్ట్రంలోని సేలం అలకగపురంలో గల సెయింట్ జాన్స్ మెట్రిక్ స్కూల్లో జరుగనున్న సీనియర్ ఇంటర్ జోన్ జాతీయ పోటీలలో పాల్గొంటున్నట్లు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా వి. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సీనియర్ సౌత్ జోన్ జట్టు తరఫున జిల్లా క్రీడాకారులు జాతీయ ఇంటర్ జోన్ టోర్నమెంట్ లో పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ప్రథమ స్థానంలో నిలవడానికి కృషి చేయాలన్నారు. అనంతరం ఎంపికైన క్రీడాకారులను జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ చైర్మన్ బద్దం లింగారెడ్డి, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి సంగీతరావు, జిల్లా సాంఘిక సంక్షేమ విద్యా సంస్థల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నీరజ రెడ్డి, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు టి. విద్యాసాగర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొజ్జ మల్లేష్ గౌడ్, జిల్లా బేస్ బాల్ సంఘం అధ్యక్షుడు ఎల్. మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సొప్పరి వినోద్, జిల్లా సాఫ్ట్ బాల్ సంఘం ఉపాధ్యక్షుడు జైపాల్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులు మర్కంటి సుజాత, చిప్ప నవీన్, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు జైడి రాజ్ కుమార్, బి. పవన్, జిల్లా సంఘ సభ్యులు నల్లూరి లత, జోష్న, స్వప్న, మానస, భాగ్య, జిల్లా కోచ్ లు ఈ. నరేష్, వేముల మౌనిక తదితరులు జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

# కంఠమహేశ్వరుడి గుడికి ఆర్థిక సాయం అందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

### ధన్యవాదములు తెపిలిన గుండంరాజుపల్లి గౌడ సంఘం ప్రతినిధులు

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



మహబూబాబాద్ జిల్లా చిన్నగూడురు మండలం గుండంరాజుపల్లి గ్రామంలో కంఠమహేశ్వరుడి ఆలయ నిర్మాణానికి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ 50వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈసందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపారు గుండం రాజుపల్లి గౌడ్ సంఘం ప్రతినిధులు. ఆలయం అభివృద్ధిలో రాష్ట్ర మంత్రి పాలుపంచుకోవడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. గుడి నిర్మాణ పనుల పరిశీలన అనంతరం మంత్రికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు చిర్ర రామన్న, కారుపోతుల శంకర్, గునిగంటి కృష్ణ, గునిగంటి బక్కయ్యవెంకన్న, గునిగంటి కొమురయ్య వెంకన్న, గునిగంటి సైకిల్ వెంకన్న, గునిగంటి ముత్తయ్య వెంకన్న, చిర్ర యాలాద్రి, కారుపోతుల కృష్ణమూర్తి, కారుపోతుల అశోక్, దొంతు నవీన్, దొంతు స్టాలిన్, దొంతు సృజన్, గునిగంటి శ్రీను ధన్యవాదములు తెలిపారు.

# హనుమాన్

## తరహాలోనే శబరిని సైతం..



హనుమాన్ తరహాలోనే శబరిని సైతం..వరలక్ష్మీ శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన సినిమా 'శబరి'. మహర్షి కూండ్ల సమర్పణలో మహా మూవీస్ పతాకంపై మహేంద్రనాథ్ కూండ్ల నిర్మించారు. అనిల్ కాట్జ్ దర్శకుడు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో మే 3న సినిమా విడుదల అవుతోంది. శుక్రవారం ఐదు భాషల్లో ట్రైలర్‌ని విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి వరుణ్ సందేశ్ ముఖ్య అతిథిగా హాజరై తెలుగు ట్రైలర్‌ని రిలీజ్ చేయగా, తమిళ ట్రైలర్‌ను నిర్మాత మహేంద్రనాథ్ విడుదల చేశారు. వరలక్ష్మీ శరత్ కుమార్ మాట్లాడుతూ, 'తెలుగులో ఫస్ట్ టైమ్ ఫిమేల్ ఓరియెంటెడ్ సినిమా చేశా. తన క్యారెక్టర్ చుట్టూ నడిచే సినిమా చేయడం ఏ నటి అయినా సరే ఎగ్జైట్ అవుతుంది. నాకు ట్రైలర్ నచ్చింది. వండర్ ఫుల్ స్క్రిప్ట్‌ని నా దగ్గరకు తీసుకు వచ్చిన దర్శకుడు అనిల్‌కి థ్యాంక్స్. తన బిడ్డను కాపాడుకోవడం కోసం తల్లి ఏం చేసిందనేది కథ. 'హనుమాన్' సినిమాను అంత పెద్ద హిట్ చేసింది తెలుగు ప్రేక్షకులే. ఈ 'శబరి'ని కచ్చితంగా ప్రమోట్ చేస్తారని నమ్మకం ఉంది. ఇది స్ట్రెయిట్ ఫార్వార్డ్ థ్రిల్లర్. ఎడ్జ్ ఆఫ్ ది సీట్ థ్రిల్ ఇస్తుంది. ఈ సినిమా నిర్మాత మహేంద్రనాథ్ కోసం పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నాను' అని తెలిపారు. 'ముఖ్య అతిథిగా వచ్చిన వరుణ్ సందేశ్‌తో నా రెండో సినిమా చేస్తున్నా. ఆ తర్వాత మూడో సినిమా అమర్ దీప్ హీరోగా చేస్తున్నాను. ఈ సినిమా తర్వాత వరలక్ష్మీ శరత్ కుమార్ పెర్ఫార్మన్స్ గురించి అందరూ చెబుతారు. నిర్మాతగా నా తొలి సినిమా ఇది' అని తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
13-04-2024



# బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకుల అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్

పేద కుటుంబానికి నిత్యవసర సరుకులను మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పురం రాజమౌళి పంపిణీ చేశారు. మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ లింగం ఇటీవల మృతి చెందారు. వారు పేద కుటుంబం కావడంతో అట్టి కుటుంబానికి అండగా ఆయన నిలిచారు నెల రోజులకు సరిపడే నిత్యవసరసరుకులను ఆయన అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటానని చెప్పారు .

# జీరో ఫైనాన్స్‌లపై పోలీసుల దాడి



టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్

బిక్కనూరు మండల కేంద్రంలో ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా నడుస్తున్న జీరో ఫైనాన్స్ లపై పోలీసులు దాడి చేశారు. ఎస్సై సాయి కుమార్ ఆధ్వర్యంలో పలువు ఫైనాన్స్ లపై దాడులు చేసి పలు రకాల రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఫైనాన్స్లో లభించిన ప్రామిసరీ నోట్లు స్వాధీనం చేసుకొని నిబంధన ప్రకారం వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు.

# రిటైర్మెంట్ రోజే సిపిఆర్ఎంఎస్ కార్డ్

టైమ్స్ ఆఫ్ వార్త,మందమర్రి:

సింగరేణి కార్మికులకు రిటైర్మెంట్ అయిన రోజే సిపిఆర్ఎంఎస్ కార్డు ఇవ్వాలని యాజమాన్యాన్ని కోరగా, అందుకు యాజమాన్యం అంగీకరించిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) బ్రాంచ్ కార్యదర్శి, కార్పొరేట్ చర్చల కమిటీ సభ్యుడు శైలేంద్ర సత్యనారాయణ తెలిపారు. పట్టణంలోని యూనియన్ కార్యాలయం శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గురువారం కొత్తగూడెంలో సిపిఆర్ఎంఎస్ ట్రస్ట్ బోర్డ్ సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో యాజమాన్యం నుండి డైరెక్టర్ పా ఎన్వికె శ్రీనివాస్, వెల్ఫేర్ జనరల్ మేనేజర్ కే బసవయ్య, పర్సనల్, అకౌంట్ అధికారులు, సీఎంఓ వైద్యులు, ఇతర సిబ్బంది హాజరుకాగా, యూనియన్ నుండి యూనియన్ అధ్యక్షుడు వాసీరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు హాజరయ్యారన్నారు. ఈ సమావేశంలో పలు అంశాలపై అంగీకారం కుదిరిందని,సమావేశ వివరాలను వివరించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి సిపిఆర్ఎంఎస్ ట్రస్ట్ బోర్డ్ సమావేశం జరపాలని సమావేశంలో నిర్ణయించడం జరిగిందన్నారు. క్యాన్సర్, కిడ్నీ లాంటి మొండి జబ్బుల విషయంలో గతంలో కేటాయించి 8లక్షల రూపాయలు అయిపోతే, ఇంకా కావాల్సిన డబ్బులను ట్రస్ట్ భరిస్తుందని యాజమాన్యం ప్రతినిధులు తెలుపగా, యూనియన్ ప్రతినిధులు 8లక్షల రూపాయల నుండి కాకుండా మొత్తం ఖర్చు ట్రస్టే భరించాలని డిమాండ్ చేయడంతో దీనికి యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు.అదేవిధంగా 2018 నుండి ఇప్పటివరకు మొండి జబ్బుల విషయంలో 8 లక్షల రూపాయలు ఖర్చు చేసిన వారికి, వారి ఖాతాలో తిరిగి డబ్బులు జమ చేయడానికి సైతం



ఒప్పందం జరిగిందన్నారు.సింగరేణి వ్యాప్తంగా సుమారు 5వేల మంది రిటైర్డ్ కార్మికులు వారి లైఫ్ సర్టిఫికెట్ జత పర్చలేదని, వారి పేర్లు ఏరియాల వారిగా తెలియజేయబడుతుందని, వారు వెంటనే ఫోన్ నెంబర్లు సహా జతపరచాలని సూచించారు. చాలామంది రిటైర్డ్ కార్మికులు బిపి,షుగర్ జబ్బులకు నెలవారి మందులు సింగరేణి వ్యాప్తంగా ఏ ఏరియాలో ఉంటే అదే ఏరియాలోని ఆసుపత్రులలో ఇవ్వాలని, అదే విధంగా హైదరాబాద్ లో సైతం చాలామంది రిటైర్డ్ కార్మికులు నివసిస్తున్నారని, అటువంటి వారికి హైదరాబాద్ లోనే మందులు ఇవ్వాలని కోరడం జరిగిందని,దీనిపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని యాజమాన్యం ప్రతినిధులు తెలిపారన్నారు.రిటైర్డ్ కార్మికులు ఏదైనా జబ్బు వస్తే సింగరేణి ఆసుపత్రికి వెళ్లి అడ్మిట్ అయితే 40శాతం డబ్బులను సిపిఆర్ఎంఎస్ ఫండ్ నుండి రికవరీ చెయ్యకూడదని కోరగా, కోలిండియాలో ఏ విధంగా అమలు చేస్తున్నారో తెలుసుకొని, అదే విధంగా అమలు చేస్తామని తెలియజేశారన్నారు. సిపిఆర్ఎంఎస్ కార్డులో ఎంత జమ ఉందో మెసేజ్ ద్వారా తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలో పెండింగ్ లో ఉన్న సిఎంపిఎఫ్ రుణాలపై యాజమాన్యాన్ని ప్రశ్నించగా, అధికారులు ఈ విషయమే కోలిండియాకి వెళ్లడం జరిగిందని,వారు తిరిగి వచ్చిన వెంటనే ఏం చేయాలో చెబుతారని ,దానిని బట్టి అమలు చేస్తామని వివరించారు. 2022-23,2023-24 ఆర్థిక సంవత్సరం సిఎంపిఎఫ్ చిట్టీ లు కార్మికులు ఇవ్వాలని కోరగా, 2022-23 సంవత్సరం చిట్టీలు తయారుగా ఉన్నాయని, 2023-24 చిట్టీలు త్వరలో ఇవ్వడానికి ప్రయత్నిస్తామని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకుడు జెట్టి మల్లయ్య, యూనియన్ కేకే 5 గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, నాయకులు జగన్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పట్టణ మహిళా అధ్యక్షురాలిగా మాల్యాల పార్వతీ

**బిజెపిలో చేరిన పలువురు మహిళలు**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



పట్టణానికి చెందిన పలువురు మహిళలు శుక్రవారం జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు జోగుల శ్రీదేవిల ఆధ్వర్యంలో శుక్రవారం బిజెపిలో చేరారు.వీరికి రఘునాథ్, శ్రీదేవి లు పార్టీ కండువాలు కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం బిజెపి పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలుగా పట్టణానికి చెందిన మాల్యాల పార్వతీ ని నియమిస్తూ, నియామక పత్రాన్ని అందజేశారు.పార్టీలో చేరిన వారిలో దూట పుష్పలత, భీమనవేని రాజేశ్వరి, మార్త రమణి రావు,నక్క కావ్య, జ్యోతి తదితరులు కలరు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి, ఉపాధ్యక్షుడు తుపాకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టు విడవకుండా పనిచేయండి.. మెదక్ సీట్ మనదే..

**భేదాభిప్రాయాలు వీడి పని చేయండి ఎమ్మెల్యే కొండ సురేఖ సూచన**



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్‌లో బీసీలకు కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చిందని... ఇతర పార్టీలు బీసీలను పట్టించుకోలేదని మంత్రి కొండా సురేఖ అన్నారు. నేడు పఠాన్ చెరు మండలం గణేష్ గడ్డ గణేష్ దేవస్థానం వద్ద కాంగ్రెస్ ప్రచార రథాలకు పూజలు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ఎంపీ అభ్యర్థి నీలం మధు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ.. మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తామన్నారు. ప్రణాళికాబద్ధంగా పార్టీ విజయానికి కృషి చేస్తున్నామన్నారు. పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని కొండా సురేఖ పిలుపునిచ్చారు. శాసనసభ ఎన్నికలలో కొంత కమ్యునికేషన్ గ్యాప్‌తో ఇక్కడ ఓటమి పాలయ్యామన్నారు. పొరపాట్లు సాధారణంగా జరుగుతుంటాయని.. వాటిని మనమే పరిష్కారం చేసుకుందామన్నారు. బేషజాలు, భేదాభిప్రాయాలు వీడనాడి పార్టీ గెలుపునకు పనిచేయాలని సురేఖ తెలిపారు. అనంతరం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు మాత్రమే పోటీ ఉంటుందన్నారు. మేము కొట్టే పంజాలకు ఇతర పార్టీలు గిలగిల కొట్టుకోవాల్సిందేనన్నారు. మెదక్ పార్లమెంట్ సీటు కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందన్నారు. ఇక మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ.. బీసీలకు కాంగ్రెస్ మాత్రమే అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ సారి మెదక్‌లో ఎగిరేది కాంగ్రెస్ జెండాయేనని అన్నారు. ఇందిరా గాంధీ ప్రాతినిధ్యం వహించిన మెదక్ పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్ గెలుస్తుందన్నారు.

# తండ్రిని హత్య చేసిన తనయుడు

**నిందితుని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

టైమ్స్ ఆఫ్ వార్త,మందమర్రి:

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రామకృష్ణాపూర్ లోని అల్లూరి సీతారామరాజునగర్ లో తండ్రిని హత్య చేసిన సంఘటన పట్టణ వ్యాప్తంగా కలకలం సృష్టించింది.శుక్రవారం మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, రామకృష్ణాపూర్ పట్టణంలోని అల్లూరి సీతారామరాజునగర్ కు చెందిన సింగరేణి రిటైర్డ్ కార్మికుడు బామండ్లపల్లి రాయమల్లు (56)ను గురువారం అతని కుమారుడు రాకేష్(38) రోకలి దుడ్డు తో కొట్టి, హత్య చేశాడు.మృతుడు రాయమల్లు కు ఇద్దరు భార్యలు కాగా, మొదటి భార్య మొండమ్మా తన ముగ్గురు పిల్లలతో కలిసి గుడిపేట లో నివసిస్తుండగా, రెండవ భార్య రాజేశ్వరి వారి కొడుకు రాకేష్, అతని భార్య అంజలీ తో కలిసి మృతుడు రాయమల్లు అల్లూరి సీతారామరాజునగర్ లో నివాసం ఉంటున్నాడు.మృతుడు రాయమల్లు మద్యానికి బానిసై, తరచు ఇంట్లో గొడవలు పడుతుండేవాడు. ఈ గొడవల కారణంగానే మొదటి భార్య మృతునికి దూరంగా ఉంటుంది. అదేవిధంగా రాకేష్, రాకేష్ భార్య అంజలీతో సైతం మృతుడు తరచు గొడవలు పడుతుండేవాడు, దీనితో రాకేష్ తండ్రిపై కోపం పెంచుకున్నాడు.ఈ సమయంలోనే రాకేష్ సెల్ ఫోన్ పోవడంతో మృతుని సెల్ ఫోన్ ను రాకేష్ వాడుతున్నాడు.ఈ క్రమంలో గురువారం మృతుడు రాయమల్లు తన కొడుకు రాకేష్ తో తన ఫోన్ ఎందుకు వాడుతున్నావని, తన ఫోను తనకి ఇవ్వమని గొడవపడగా,కోపోద్రుక్తుడైన రాకేష్ అతని తండ్రి రాయమల్లు ను రోకలి దుడ్డుతో తలపై 2,3సార్లు బలంగా కొట్టి, అక్కడ నుండి పారిపోయాడు. బలమైన గాయాలతో తీవ్ర రక్తస్రావం కావడంతో రాయమల్లును అతని రెండవ భార్య రాజేశ్వరి హుటాహుటిన ఆసుపత్రికి తీసుకపోగా, చికిత్స పొందుతూ రాయమల్లు మృతి చెందాడు. నిందితుడు రాకేష్ ను శుక్రవారం పట్టణంలోని అంగడి బజార్ ప్రాంతంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు నుండి మృతుడు రాయమల్లును కొట్టి, చంపడానికి వాడిన రోకలి దుడ్డు ను,రక్తం అంటిన రాకేష్ బట్టలను స్వాధీన పరుచుకున్నారు. మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్ ఐపీఎస్ సూచనలతో బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ ఆధ్వర్యంలో మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్, పోలీస్ సిబ్బంది నేరం జరిగిన 24 గంటల్లో నిందితుని పట్టుకొని, రిమాండ్ కు తరలించడం జరిగింది.

# శ్రీ పెద్దమ్మ తల్లి కళ్యాణ మహోత్సవానికి హాజరైన రఘునందన్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట్ మెదక్



మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలోని పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి మాధవ నేను రఘునందన్ రావు హాజరై పెద్దమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు, ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న ముదిరాజ్ కులస్తులు ఎంపీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు శాలువాలతో సత్కరించి వారిపై కృపాకటాక్షాలు ఉండాలని మెదక్ ఎంపీగా విజయం సాధించాలని దీవించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి మాట్లాడుతూ అమ్మవారు కృపతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నామని తెలిపారు.

# ఆ రెండు దేశాలకు ప్రయాణించొద్దు కేంద్ర ప్రభుత్వం సూచన

**న్యూఢిల్లీ:** ఆ ప్రాంతంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా తదుపరి ఉత్తర్వుల వరకు ఇరాన్ లేదా ఇజ్రాయెల్‌కు ప్రయాణించవద్దని భారతీయులకు కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ శుక్రవారం సూచించింది. ఇరాన్ లేదా ఇజ్రాయెల్‌లో నివసిస్తున్న భారతీయులందరూ తమ దేశాలలోని భారతీయ ఎంబసీలను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కేంద్రం ఒక ప్రకటనలో కోరింది. ఆ రెండు దేశాలలో నివసిస్తున్న ప్రజలందరూ తమ భద్రత పట్ల అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని, సాధ్యమైనంత వరకు బయట తిరగకుండా ఉండాలని ఆ ప్రకటనలో కేంద్రం సూచించింది. ఇజ్రాయెల్‌పై దాడి చేసేందుకు ఇరాన్ సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో భారత ప్రభుత్వం నుంచి ఈ ప్రకటన వెలువడడం గమనార్హం.

# మెదక్ ఎంపీ అభ్యర్థుల మధ్య ఫిర్యాదుల రాజకీయం



టైమ్స్ ఆఫ్ వార్త- మెదక్ జిల్లా ప్రతినిధి

తెలంగాణలోని మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్‌లో అభ్యర్థుల మధ్య ఫిర్యాదుల రాజకీయం కొనసాగుతోంది. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు ఒకరిపై ఒకరు ఎన్నికల కమిషన్ (ఈసీ)కి ఫిర్యాదు చేసుకుంటున్నారు. బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు.. గులాబీ నేతలపై అసభ్య పదజాలం వాడారని ఎన్నికల కమిషన్, పోలీసులకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఫిర్యాదు చేశారు. దాంతో సంగారెడ్డి టౌన్ పోలీసులు రఘునందన్ రావుపై కేసు నమోదు చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామి రెడ్డి ప్రభుత్వ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారని బీజేపీ నాయకులు ఎన్నికల కమిషన్, పోలీసులకు ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామి రెడ్డి, మాజీ సుడా చైర్మన్ రవీందర్ రెడ్డిపై సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు అయింది. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో మెదక్ జిల్లా కలెక్టర్ 106 మంది ఉద్యోగుల్ని తొలగించారు. ఇక బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు తన ఫోటో, ప్రధాని నరేంద్ర మోడీ, కమలం గుర్తుతో ఉన్న క్యాలెండర్‌ను ఓటర్లకు పంచుతున్నారని కేంద్ర ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుల రాజకీయంతో మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్ హీటెక్కింది.

# ప్రచారంలో దూకుడు పెంచిన బిజెపి ఎంపీ రఘునందన్ రావు

**రామయంపేట మండల కేంద్రంలో రఘునందన్ రావు ప్రచారం**

**భారీ ఎత్తున పాల్గొన్న బిజెపి మహిళా కార్యకర్తలు**

**యువకుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**

టైమ్స్ ఆఫ్ వార్త- మెదక్ జిల్లా ప్రతినిధి





ఉమ్మడి మెదక్ జిల్లా బిజెపి ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు ఈరోజు ఉదయం రామయంపేట పట్టణ కేంద్రంలో ప్రచార కార్యక్రమం మొదలుపెట్టారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో బీజేపీ దూకుడు పెంచుతోంది.ఇప్పటికే సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి ప్రచారంలో దూసుకెళ్తుండగా..ఇప్పుడు మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు కూడా ఎన్నికల ప్రచారంలోకి దిగారు. మెదక్ జిల్లా రామాయంపేటలో రఘునందన్‌రావు రోడ్ షో నిర్వహించారు..గల్లీగల్లీకి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్నారు. స్థానిక సమస్యలను తెలుసుకోవడంతో పాటు హామీల వర్షం కురిపిస్తున్నారు.. ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు..మోదీతోనే భారతదేశ అభివృద్ధి సాధ్యమన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
13-04-2024



# మెదక్ ఎంపీ సీట్‌పై మైనంపల్లి హనుమంతరావు మాస్టర్ ప్లాన్

టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాజకీయాలు వాడి వేడిగా మారిపోయాయ్. ఈ లోకసభ ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో విజయం సాధించడమే లక్ష్యంగా అన్ని పార్టీలు కూడా పావులు కదుపుతూ ఉన్నాయి.మరీ ముఖ్యంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచి మరోసారి బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ కు షాక్ ఇవ్వాలని పట్టుదలతో ఉంది. అయితే తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సొంత జిల్లా అయినా మెదక్ ఎంపీ స్థానాన్ని గెలిచి అటు కెసిఆర్ ని మానసికంగా కూడా దెబ్బకొట్టేందుకు రేవంత్ ఇప్పటికే మాస్టర్ ప్లాన్ వేశాడట. ఇప్పటికే పార్టీలోని నేతలు అందరిని కూడా కారు నుంచి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడంలో సక్సెస్ అవుతున్నారు రేవంత్. కెసిఆర్ కు వరుసగా షాక్ లు ఇస్తూనే ఉన్నాడు ఇలాంటి సమయంలో సొంతూరు జిల్లా అయిన మెదక్ ను కూడా పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించి ఇక కేసీఆర్ దెబ్బ కొట్టాలని అనుకుంటున్నాడట. కాగా ఇక్కడ కాంగ్రెస్ నుంచి బీసీ అభ్యర్థి నీలం మధు టికెట్ దక్కించుకున్నారు. ఇక బీఆర్ఎస్ నుంచి



మాజీ ఐఏఎస్ పి వెంకట్రామిరెడ్డి, బిజెపి నుంచి రఘునందన్ రావు పోటీ చేస్తున్నారు అని చెప్పాలి. మెదక్ కు చెందిన స్థానిక నేత మైనంపల్లి హనుమంతరావు ఇక ఆయన కుమారుడు ప్రస్తుతం మెదక్ ఎమ్మెల్యే రోహిత్ మెదక్ ఎంపీ స్థానంలో గెలుపై ప్రత్యేకమైన దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆ పార్లమెంట్ సెగ్మెంట్ లోని కీలకమైన బీఆర్ఎస్ నేతలు అందరిని కూడా కాంగ్రెస్ లోకి ఆహ్వానిస్తూ ఉన్నారట మైనంపల్లి హనుమంతరావు. కాగా ఇటీవల బీఆర్ఎస్ కౌన్సిలర్లతో మెదక్ ఎమ్మెల్యే రోహిత్ సమావేశం అవడం చర్చనీయాంశంగా మారింది. అయితే మరికొన్ని రోజుల్లో బీఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునే ఛాన్స్ ఉంది అంటూ వార్తలు వస్తున్నాయి. ఇక ఇప్పటికే రామాయం పేటలోని నలుగురు కౌన్సిలర్లు కాంగ్రెస్లో చేరగా తూప్రాన్ మున్సిపాలిటీలోనూ హస్తం ఇప్పటికే పాగా వేసింది. ఇలా మెదక్పార్లమెంట్ సెగ్మెంట్ లోని కీలకమైన బిఆర్ఎస్ నేతలు అందరిని కూడా కాంగ్రెస్ గూటికి చేర్చుకొని.. ఇక కాంగ్రెస్ అభ్యర్థి నీలం మదుని భారీ మెజారిటీతో గెలిపించాలని మైనంపల్లి హనుమంతరావు, రోహిత్ అనుకుంటున్నారట.

# చీము, నెత్తురు,ఉన్నోళ్లు బీ ఆర్ఎస్ పార్టీకి తప్ప ఎవరికి ఓటు వేయరు!

## ఇరు పార్టీలపై ఘాటుగా వాక్యానించిన మాజీ మంత్రి హరీష్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త –మెదక్ జిల్లా ప్రతినిధి



మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ సన్నాహాక సమావేశాల్లో భాగంగా తన సొంత నియోజకవర్గం సిద్దిపేటలో శుక్రవారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న హరీశ్ రావు గులాబీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మెదక్ ఎంపీగా గెలిపించాలని పిలుపునిచ్చారు. 'మనం పదేళ్లు పాలించినం... వాళ్లు వచ్చి నాలుగు నెలలు కాలేదు.. ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగింది' అని కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. సిద్దిపేటలో సగం నిర్మించిన వెటర్నరీ కళాశాలను రద్దు చేసి రేవంత్ రెడ్డి కొడంగల్‌కు తరలించుకుపోయాడు' అని హరీశ్ రావు ఆరోపించారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అని గంభీర ఉపన్యాసాలు ఇచ్చారు.. ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి దగ్గర సరుకు లేదు.. పని లేదు అని ఎద్దేవా చేశారు. 'ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మీద కోపం వచ్చింది. కాంగ్రెస్ మీద కోపంతో బీజేపీకి ఓటేస్తే పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టు అయితది' అని గుర్తుచేశారు. బీజేపీపై హరీశ్ రావు తీవ్ర విమర్శలు చేశారు. 'బీజేపీ పేదలకు, తెలంగాణకు వ్యతిరేక పార్టీ. విభజన సమయంలో సీలేరును లాక్కుని రాష్ట్రానికి అన్యాయం చేసిన పార్టీ. పదేళ్లలో బీజేపీ చేసిన ఒక్క మంచి పని ఉందా? అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని రేవంత్ రెడ్డి బురజ చల్లిండు. ఇప్పుడు మాత్రం మోదీని బడే మియా అంటుండు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటై తెలంగాణలో బీఆర్ఎస్ లేకుండా చేయాలనే కుట్ర పన్నుతున్నారు' అని తెలిపారు. బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావుపై హరీశ్ రావు ఘాటు విమర్శలు చేశారు. ఈ సందర్భంగా దుబ్బాక ఉప ఎన్నికల్లో రఘునందన్ ఇచ్చిన హామీలను గుర్తు చేశారు. 'ఇంటికి రెండెడ్లు, నిరుద్యోగ భృతి ఇస్తానని, రైలు తెస్తానని అబద్ధాలు చెప్పి ఉప ఎన్నికల్లో గెలిచిన రఘునందన్‌కు మొన్నటి ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టారు' అని తెలిపారు. సిద్దిపేట కు అన్యాయం జరిగితే... అక్కసు వెళ్ళగట్టితే ఉరుకుందామా.... సిద్దిపేట ప్రజలుగా చీము నెత్తురు ఉన్నోళ్లం మళ్లీ కాంగ్రెస్ పార్టీ కి ఓట్లు వేసి మోసపోదామా? సిద్దిపేటలో వివిధ అభివృద్ధి పనులు, రోడ్లకు కేటాయించిన రూ.150 కోట్లను రేవంత్ రెడ్డి రద్దు చేశాడు' అని హరీశ్ రావు మండిపడ్డారు. సిద్దిపేట అభివృద్ధిపై అక్కసు వెళ్లగక్కిన కాంగ్రెస్, బీజేపీలను ఓడించాలి' అని పిలుపునిచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో సిద్దిపేట చాటుదాం అని తెలిపారు.

# భయపెడుతున్న 'శబ్దం' టీజర్

హీరో ఆది పినిశెట్టి, దర్శకుడు అరివళగన్ 'వైశాలి'తో సెన్సేషనల్ హిట్ అందించిన తర్వాత, మరో ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్ సూపర్‌నేచురల్ క్రైమ్ థ్రిల్లర్ 'శబ్దం' చిత్రం కోసం కలిసి పని చేస్తున్నారు. 7 ఫిల్మ్స్ శివ, ఆల్ఫా ఫ్రేమ్స్ కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, ఎస్ బానుప్రియ శివ సహ నిర్మాత. గతంలో ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ని విడుదల చేసిన మేకర్స్ ఈరోజు టీజర్‌ను రివిల్ చేశారు. విక్టరీ వెంకటేష్ టీజర్ లాంచ్ చేశారు. టీజర్‌తో సినిమాలోని అదిరిపోయే సెటప్‌ని పరిచయం చేయడంతో పాటు ఉత్కంఠమైన అనుభూతిని అందించింది. హీరో ఆది పినిశెట్టి ఒక హాంటెడ్ హౌస్ వద్ద కొన్ని వింత సంఘటనలు జరిగేటప్పుడు కొన్ని విచిత్రమైన శబ్దాలను రికార్డ్ చేయడం కనిపిస్తుంది. టీజర్‌లో సినిమాలోని ప్రముఖ నటీనటులందరినీ చూపించారు. టీజర్ ఖచ్చితంగా అంచనాలను అందుకుంది. ఆది పినిశెట్టి తన పాత్రలో అద్భుతంగా నటించారు. దర్శకుడు అరివళగన్ ఒక యూనిక్ కాన్సెప్ట్‌తో టీజర్ ని టెర్రిఫిక్ గా ప్రజెంట్ చేసారు. అరుణ్ బత్మనాభన్ కెమెరా యాంగిల్స్ ప్రతి బ్లాక్‌లోఉత్కంఠతని క్రియేట్ చేసింది, సంగీత దర్శకుడు థమన్ ఎస్ తన అసాధారణమైన బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో ఫియర్ ఫ్యాక్టర్ ని పెంచారు. వైశాలిలో చాలా రైన్ బేస్డ్ సన్నివేశాలు ఉండగా, శబ్దం సినిమాలో చాలా సన్నివేశాలు పర్వతాలు, పర్యాటక ప్రదేశాలలో చిత్రీకరించబడ్డాయి అలాగే ఈ సినిమాలో సౌండ్‌కి సంబంధించి ప్రత్యేక సన్నివేశాలు ఉండబోతున్నాయి. ముంబై, మున్నార్, చెన్నైలోని అనేక ప్రదేశాలలో ఈ సినిమా చిత్రీకరించారు. సినిమా కోసం 120 ఏళ్ల నాటి లైబ్రరీని నిర్మించారు. సిమ్రాన్, లైలా, లక్ష్మీ మీనన్, రెడిన్ కింగ్స్లీ, ఎం.ఎస్. భాస్కర్, రాజీవ్ మీనన్ కీలక పాత్రల్లో



కనిపించనున్నారు. జాతీయ అవార్డు గ్రహీత సాబు జోసెఫ్ ఎడిటింగ్ చేస్తున్నారు. మనోజ్ కుమార్ ఆర్ట్ డైరెక్టర్. త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీని అనౌన్స్ చేయనున్నారు మేకర్స్.

# డా. బి.ఆర్. అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు జయప్రదం చేయండి

## తెలంగాణ దళిత సంక్షేమ సంఘం, బాలానగర్

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ లో నిర్వహించబడు డా. బీఆర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని తెలంగాణ దళిత సంక్షేమ సంఘం అధ్యక్షుడు అధిముల్లా రాము పిలుపునిచ్చారు. శుక్రవారం అంబేద్కర్ భవన్ లో అధ్యక్షులు అధిముల్లా రాము ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశ కార్యక్రమంలో అంబేద్కర్ జన్మదినం పురస్కరించుకొని జయంతి వేడుకలను జయప్రదం చేయవలసిందిగా దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షులు మాట్లాడుతూ, నవభారత నిర్మాత, ప్రపంచ మేధావి, భారతదేశ మొట్టమొదటి న్యాయ శాఖ మంత్రి, డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు రిజర్వేషన్ కల్పించార న్నారు. మహిళలకు ఓటు హక్కు కల్పించిన ఘనత అంబేద్కర్ కె దక్కుతుందన్నారు. రిజర్వ్ బ్యాంక్ స్థాపనలో ప్రముఖ పాత్ర వ్యవహరించి భారతదేశ పరిపాలన దశాదిశా నిర్ణయించిన మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. పంచాయతీ స్థాయి నుండి పార్లమెంటరీ స్థాయి వరకు పరిపాలన ఏవిధంగా జరిగాలి, అన్ని రకాల చట్టాలను రాజ్యాంగం లో పొందుపరిచాడు. భారత రాజ్యాంగం భారత పరిపాలన వ్యవస్థకు చుక్కాని లాంటిదన్నారు. ఆయన చేసిన త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను ఘనంగా స్మరించుకొని ఆయనకు ఘన నివాళులుర్పించి జయంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గీడిమెట్ల రమేష్, కార్యనిర్వాహక అధ్యక్షురాలు సుంకే దీప్తి, అధ్యక్షుడు సుంకే రామన్, మీడియా కార్యదర్శి రవి స్టీవెన్సన్, చింత సత్యనారాయణ, రవి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి రైతుల భయం



లోక్‌సభ ఎన్నికల్లో అధికార బిజెపి పార్టీని పంజాబ్, హర్యానాలో రైతులు గట్టి దెబ్బ కొట్టే సూచనలు కనపడుతున్నాయి. ముఖ్యంగా నూతన సాగు చట్టాల ఎపిసోడ్ నుంచి కమలం పార్టీ తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటుంది. మోడీ సర్కార్ హామీలతో ఏడాది పాటు సాగిన రైతాంగ ఉద్యమాన్ని విరమించిన అన్నదాతలు ఇప్పుడు ఆ హామీలను నెరవేర్చడంలో కేంద్రం మోసం చేసిందని ఆగ్రహంగా ఉన్నారు. డిమాండ్ల సాధనకు చేపట్టిన ఢిల్లీ చలో ఉద్యమానికి అడ్డంకులు సృష్టించడంపై మండిపడుతున్నారు. ఈ క్రమంలో లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి తగిన విధంగా బుద్ధి చెబుతామని పంజాబ్, హర్యానా రైతులు హెచ్చరిక చేస్తున్నారు. బిజెపి అభ్యర్థులను ఓడించాలని, రైతు సంఘాల నేతలు ప్రజలకు పిలుపునిచ్చారు. బిజెపి అభ్యర్థులు ఎన్నికల ప్రచారానికి వచ్చిన సమయంలో అడిగేందుకు 11 ప్రశ్నలను సిద్ధం చేశారు. ఇందులో మినిమం సపోర్ట్ ప్రైజ్ (ఎంఎస్‌పి)కి చట్టబద్ధత, రైతు రుణాల మాఫీ, ఇటీవల చేపట్టిన 'ఢిల్లీచలో' కార్యక్రమాన్ని అడ్డుకోవటానికి సంబంధించిన ప్రశ్నలు ఉన్నాయి. ఈ దేశ రైతులను ఓట్లు అడిగే హక్కు బిజెపి పార్టీకి లేదని ఎస్‌కెయం సీనియర్ నేత, ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్ అధ్యక్షుడు ప్రేమ్ సింగ్, బికెయు (లఖోవాల్) మీడియాతో మాట్లాడుతూ బిజెపి సర్కార్ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి ఒక 'రైతు, ప్రజా స్వామ్య, సమాఖ్య వ్యవస్థకు' వ్యతిరేక పార్టీ అని, కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. ప్రజలను ఓట్లు అడిగే హక్కు బిజెపి పార్టీకి లేదని, ఆ పార్టీని ప్రజాస్వామిక, శాంతియుత పద్ధతుల్లో వ్యతిరేకిస్తామని, అన్ని ప్రజా వ్యతిరేక చర్యలలో బిజెపిని ప్రశ్నిస్తామని ప్రేమ్ సింగ్ పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను ఓడించి తీరాలని వారు దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. బిజెపి అభ్యర్థులు ఓట్లను అడగడానికి తమ వద్దకు వచ్చేవారికి ప్రశ్నించేందుకు తాము సిద్ధం చేసిన ప్రశ్నలను రెండు రాష్ట్రాల రైతులకు పంపుతామని వారు ప్రకటించారు. ఇప్పటికే పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లోని పలు గ్రామాల్లోకి బిజెపి నేతల ప్రవేశాన్ని పంజాబ్ ప్రజలు నిషేధం విధించి అడగడుగునా వారి రాకను అడ్డుకుంటున్నారు. 'రైతులను ఢిల్లీలోకి రానివ్వలేదు. అలాంటప్పుడు తమ గ్రామాల్లోకి బిజెపి నేతలు ఎలా ప్రవేశిస్తారు అని ప్రశ్నిస్తూ, వారి రాకపై రైతులు నిషేధాన్ని విధిస్తున్నాం అని రైతులు పోస్టర్లు ఏర్పాటు చేశారు. ఇటీవల ఢిల్లీ చలో ఆందోళన కార్యక్రమంలో పంజాబ్ సరిహద్దుల్లో మరణించిన యువ రైతు శుభకరణ్‌కు నివాళిగా అనేక గ్రామాల్లో బ్యానర్లు ఏర్పాటు చేశారు. 'నేను చేసిన తప్పేమిటి? మీ (కేంద్ర ప్రభుత్వం) హామీలను గుర్తు చేయడానికి ఢిల్లీ రావాలనుకుంటున్నాను' అని అందులో రాసి ఉంది.

# రైల్వేగేట్ వద్ద ఎదురెదురుగా వస్తూ రెండు కార్లు డీ.. పలువురికి గాయాలు

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి



ఎడపల్లి మండల కేంద్రంలోని రైల్వేగేట్ సమీపంలో శుక్రవారం రెండు కార్లు ఎదురెదురుగా వస్తూ"డీ" కొన్నాయి. ఈఘటనలో పలువురు గాయపడ్డారు. ఎడపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం....నిజామాబాద్ నుండి బోధన్ వైపు వెళుతున్న అడ్వకేట్ మాధవ్ రావు కు చెందిన AP25 AH 2122 నెంబర్ గల కారు బోధన్ నుండి నిజామాబాద్ వైపు వెళుతున్న మహారాష్ట్రకు చెందిన MH 44 G 2722 నెంబర్ గల కారు ఎదురెదురుగా వెళుతూ"డీ' 'కొన్నాయి. ఈఘటనలో మహారాష్ట్రకు చెందిన మహిళకు గాయాలు అయ్యాయని పోలీసులు తెలిపారు. అలాగే నిజామాబాద్ కు చెందిన అడ్వకేట్ మాధవ్ రావు కు స్వల్ప గాయాలయ్యాయని తెలిపారు .కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఊపందుకున్న కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం..

## ఇంటింటికి ప్రచారంలో ఎంపీ అభ్యర్థి జి.రంజిత్ రెడ్డి కుటుంబ సభ్యులు

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలో భాగంగా శేరిలింగంపల్లి అబజర్వర్,టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ శ్రీ.పటేల్ రమేష్ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ ,ఎంపీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి సతీమణి సీత రంజిత్ రెడ్డి ,ఎం.బి.సి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్ ఇంటింటికి ప్రచారాన్ని ప్రారంభించారు. హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని శాంతి నగర్ నందు డివిజన్ నాయకులు,అధ్యక్షులు,యువకులు,మహిళలతో కలిసి కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలపాలని ప్రజలకు కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ప్రజలకు కోరారు, తెలంగాణ రాష్ట్రం మన సీఎం ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృదే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారని,చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని ప్రజలను కోరారు.

# ఎంసెట్ కోచింగ్ పేరిట సెకండ్ ఇయర్ క్లాసులు

## సమాచార హక్కు చట్టం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి

టైమ్స్ఆఫ్ వార్త–వరంగల్ జిల్లా:



ఇంటర్మీడియట్ కార్పొరేట్ కాలేజీలు రూల్స్ కు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని సమాచార హక్కు చట్టం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి అన్నారు. వేసవి సెలవుల్లో ఎంసెట్ కోచింగ్ పేరుతో సెకండ్ ఇయర్ క్లాసులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. శుక్రవారం హనుమ కొండలోని తన ఆఫీసులో మీడియాతో మాట్లాడారు. హనుమకొండలో స్టూడెంట్లకు వేసవి సెలవులు ఇవ్వకుండా క్లాసులు నిర్వహిస్తున్న కాలేజీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నోటిఫికేషన్ రాకముందే జరుపుతున్న అడ్మిషన్లను రద్దు చేయాలని కోరారు. ఈ ఏడాది నుంచి ఇంటర్ అడ్మిషన్లను ఆన్లైన్ ద్వారా చేపట్టాలని, తెలంగాణలో ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలుచేసి, కార్పొరేట్ కాలేజీల ఆగడాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఒక కాలేజీకి పర్మిషన్ తీసుకుని, అనేక బ్రాంచులు నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

TIMES OF VARTHA (13-04-24)_times of varha main (13-2).qxd 4/13/2024 5:36 AM Page 6



# ఈనెల 18 నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

## భువనగిరి పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

## భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ హనుమంత్ కే. జండగే

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



ఈనెల 18 నుండి భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్లో నిర్వహించబడు ఎన్నికలకు నామినేషన్ ప్రక్రియ మొదలవుతుందని భువనగిరి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కె జండకే తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో భువనగిరి, ఆలేరు, జనగాం, తుంగతుర్తి, నకిరేకల్, మునుగోడు, ఇబ్రహీంపట్నం (7) అసెంబ్లీ సెగ్మెంట్ల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో ఆయన సమావేశమైన ఆయన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించారు. ఈనెల 18 నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతున్నందున దృష్ట్యా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాట్లు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు చెందిన అప్డేటెడ్ ఓటర్ జాబితాలతో హెల్ప్ డెస్క్ లో సిద్ధంగా ఉండాలని, ఏడు నియోజకవర్గాలకు సంబంధించిన అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయాలలో కూడా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, అప్డేటెడ్ ఓటరు జాబితాలతో వివరాలు అందించాలని తెలిపారు. నామినేషన్ కు సంబంధించిన అన్ని ఫారంలపై హెల్ప్ డెస్క్ లో అభ్యర్థులకు సహాయం అందించాలని, పోటీచేసే అభ్యర్థి, ప్రపోజర్ల ఓటు హక్కు ఉన్నది లేనిది చూడడం, నామినేషన్ పత్రాల పూరింపు, జతచేయు పత్రాలపై అవగాహన కల్పించాలన్నారు. స్టాటిస్టికల్ సర్వైవల్ టీములకు కావలసిన వసతులను కల్పించాలని, టీములు నిర్వహించే రిజిస్టర్లు సరిగా మెయింటైన్ చేసేలా పర్యవేక్షించాలని, చెక్ పోస్ట్ లను తరచూ పరిశీలిస్తుండాలని, టీముల షిఫ్ట్ వారి డ్యూటీలను తనిఖీ చేయాలని, సిబ్బందికి ఐడి కార్డులు ఉండాలని సూచించారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు తరచూ అన్ని టీములతో సమావేశమై ఎప్పటికప్పుడు పనితీరు పరిశీలిస్తుండాలని, సీజర్ సంబంధించి వస్తువులు, నగదు స్వాధీనం చేసుకునే విషయంలో ఎన్నికల నిబంధనలను పూర్తిగా అమలు చేయాలని, వీడియో రికార్డింగ్ తప్పనిసరి ఉండాలని సూచించారు. ఎక్స్పెండిచర్ మానిటరింగ్ విషయాలలో పకడ్బందీ పరిశీలన ముఖ్యమని, ప్రజా ప్రాతినిధ్య చట్టం 127- ప్రకారం అన్ని అనుమతులు తీసుకోవాలని, వీడియో సర్వైవల్ టీమ్స్, వీడియో వీవింగ్ టీమ్స్, అకౌంటింగ్ టీమ్స్ ద్వారా సరైన పర్యవేక్షణ చేయాలని, అన్ని టీముల రిపోర్టులను సకాలంలో రిటర్నింగ్ అధికారికి అందజేయాలని, సభలు, సమావేశాలు, ర్యాలీలకు సంబంధించి సువిధ ద్వారా ఎన్ని అనుమతి ఇచ్చారు, ఇచ్చిన వాటి వివరాలను సరైన విధంగా ఆన్లైన్ నమోదు చేయాలని, పార్లమెంటు అభ్యర్థికి 95 లక్షల లోపు ఖర్చు నిబంధన ఉన్నదని, మొదట వచ్చిన వారికి మొదటగా అనుమతి ఇవ్వాలని, వారికి ఏ ప్రాంతం ఎంత సమయం అనేది నిర్ధారించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ మెటీరియల్ పై స్పష్టమైన అవగాహన ఉండాలని, రికార్డుల ప్రకారం పూర్తిపేరు మెటీరియల్ పొందాలని సూచించారు. ఫామ్ 6, 7, 8 దరఖాస్తులు పెండింగ్ లేకుండా పరిష్కరించాలని సూచించారు. ఈవీఎం యంత్రాల కోసం స్ట్రాంగ్ రూములు ఏర్పాటు చేసుకోవాలని, ఫైర్ ప్రూఫ్ తదితర భద్రతా చర్యలు పటిష్టంగా చేపట్టాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లలో అన్ని ఏర్పాట్లు చేయాలని, అందుకు కావాల్సిన శిక్షణ, అవగాహన అందించాలని తెలిపారు. వాహనాలు, వీడియో గ్రాఫర్స్, వాలంటీర్లను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు సంబంధించి వెబ్ కాస్టింగ్ నిబంధనల ప్రకారం ఏర్పాటు చేయాలని, పోలింగ్ స్టేషన్లలో అన్ని వసతులు తప్పనిసరిగా ఉండాలని, వృద్ధులకు, దివ్యాంగులకు ప్రత్యేక సదుపాయం కల్పించాలని తెలిపారు. అత్యవసర విభాగాల సిబ్బందికి పోస్టల్ బాలట్, 85 సంవత్సరాల వయస్సు దాటిన సీనియర్ సిటీజన్లు, దివ్యాంగులకు హోమ్ ఓటింగ్ సౌకర్యం నిబంధనల ప్రకారం నిర్వహించాలని, హోమ్ ఓటింగ్ సౌకర్యం కల్పించిన వారికి ముందుగానే ఏ రోజు ఏ సమయానికి వస్తున్నది తెలుపాలని, నిబంధనల ప్రకారం ఓటింగ్ నిర్వహించాలని, ఓటు గోప్యత చాలా ముఖ్యమని, అవసరమైన పోలీస్ ఎస్కార్ట్ ను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జనగాం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పింకేశ్ కుమార్, జిల్లా ఉప ఎన్నికల అధికారి, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి. బెన్ షాలోమ్, భువనగిరి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఆర్.డి.ఓ. అమరేందర్, ఆలేరు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, మునుగోడు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డి.సుబ్రహ్మణ్యం, నకిరేకల్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పూర్ణచందర్, తుంగతుర్తి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి బి.ఎస్. లత, జనగాం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డి.కొమరయ్య, ఇబ్రహింపట్నం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కె.అనంతరెడ్డి, నోడల్ అధికారులు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, తహసీల్దారులు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మకాల ఒత్తిడితో స్టాక్ మార్కెట్ ఢమాల్!



ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లో నేడు అమ్మకాల ఒత్తిడి కారణంగా ఢమాల్ అయ్యింది. నష్టాలతో ప్రారంభమైన మార్కెట్ ఎక్కడా కోలుకోలేదు. చివరి వరకు నష్టాల బాటనే పట్టింది. అమెరికా ద్రవ్యోల్బణం కారణంగానే నష్టాల్లో సూచీలు ముగిశాయని తెలుస్తోంది. ప్రపంచ మార్కెట్ల సంకేతాలు కూడా ప్రతికూలంగానే కొనసాగాయి. మదుపరులు హై ప్రైస్ వద్ద ప్రాఫిట్ బుకింగ్ లకు పాల్పడ్డంతో సూచీలు పతనమయ్యాయి. పెరిగిన చమురు ధరలు కూడా కలవరపెట్టాయి. బిఎస్ఈ సెన్సెక్స్ 793.25 పాయింట్లు పతనమై 74244.90 వద్ద ముగిసింది. కాగా నిఫ్టీ 50 కూడా 234.40 పాయింట్లు పతనమై 22519.40 వద్ద ముగిసింది. ఇంట్రాడే ట్రేడింగ్ లో లాభపడిన షేర్లలో డివీస్ ల్యాబ్స్, బజాజ్ ఆటో, టాటా మోటార్స్, టిసిఎస్, టాటా కన్జూమర్ ప్రొడక్ట్స్ ఉండగా, ఇక నష్టపోయిన షేర్లలో సన్ ఫార్మా, మారుతి సుజుకీ, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, టైటాన్ కంపెనీ, ఓఎన్ జిసి ఉన్నాయి.

# భారత్‌కు నాలుగో ఓటమి

## ఆస్ట్రేలియాతో హాకీ సిరీస్

పెర్త్: ఆస్ట్రేలియా పర్యటనలో భారత హాకీ జట్టుకు మరో ఓటమి. ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఇది వరకే మూడింట్లో ఓడిన భారత్.. శుక్రవారం పెర్త్ వేదికగా ముగిసిన నాలుగో మ్యాచ్‌లోనూ 1-3 తేడాతో ఆస్ట్రేలియా చేతిలో పరాజయం పాలైంది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ 12వ నిమిషంలో గోల్ కొట్టి భారత్‌ను ఆధిక్యంలోకి తెచ్చాడు. కానీ తొలి క్వార్టర్ ముగిశాక ఆస్ట్రేలియా పుంజుకుంది. భారత గోల్ పోస్ట్‌ను లక్ష్యంగా చేసుకుని దాడికి దిగింది. ఆ జట్టు తరఫున హేవార్డ్ (19, 47) రెండు గోల్స్ చేయగా జాక్ వీల్స్ 54వ నిమిషంలో గోల్ కొట్టాడు.

# మెరిసిన రుతిక


## కొరియాపైన 2-1తో విజయం బిల్లీ జీన్ కప్-2024



**ఛాంగ్‌షా(చైనా):** ఆసియా పసిఫిక్ ఓషియానా టెన్నిస్‌లో భాగంగా బిల్లీ జీన్ కింగ్‌కప్-2024లో భారత క్రీడాకారిణుల హవా కొనసాగుతోంది. తొలి లీగ్‌లో తైవాన్‌లపై నెగ్గిన భారత మహిళలబృందం.. తాజాగా కొరియాపైనా ఘన విజయం సాధించింది. శుక్రవారం జరిగిన మూడో లీగ్ పోటీలో భారత్ 2-1తేడాతో కొరియాను చిత్తుచేసింది. రుతుజ భోసాలే, అంకితా రైనా, ప్రార్థనా థోంబరేలతో కూడిన భారత బృందం ప్రపంచ గ్రూప్ ప్లే-ఆఫ్‌లో చోటుకోసం ఈ టోర్నీ బరిలోకి దిగింది. తొలి సింగిల్స్‌లో రుతుజ 6-2, 6-2తో సోహ్యూన్‌ను చిత్తుచేయగా.. రెండో సింగిల్స్‌లో అంకిత రైనా 2-6, 3-6తో సుజోంగ్ జాంగ్ చేతిలో ఓటమిపాలైంది. ఇక నిర్ణయాత్మక డబుల్స్‌లో అంకిత-ప్రార్థన 6-4, 6-4తో కిమ్-సోయున్‌లను చిత్తుచేయడంతో భారత్‌కు విజయం వరించింది. శనివారం జరిగే చివరి లీగ్‌లో భారత్ న్యూజిలాండ్‌తో తలపడనుంది. మరోవైపు న్యూజిలాండ్ రెండు విజయాలతో అగ్రస్థానంలోనే కొనసాగుతోంది.

# ఐపీఎల్ చరిత్రలో బుమ్రా అరుదైన రికార్డు..

ముంబై ఇండియన్స్, టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఐపీఎల్ చరిత్రలోనే అరుదైన ఘనత సాధించాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుపై 5 వికెట్ల ఘనత సాధించిన తొలి బౌలర్‌గా బుమ్రా రికార్డులకెక్కాడు. ఐపీఎల్-2024లో భాగంగా వాంఖడే వేదికగా ఆర్సీబీతో మ్యాచ్‌లో బుమ్రా ఐదు వికెట్లతో చెలరేగాడు. తద్వారా ఈ అరుదైన ఫీట్‌ను తన పేరిట బుమ్రా లిఖించుకున్నాడు. బుమ్రా కంటే ముందు ఎవరూ ఆర్సీబీపై ఫైవ్ వికెట్ల హాల్ సాధించలేదు. గతంలో ఆశిష్ నెహ్రా సీఎస్‌కే తరఫున ఆడుతున్నప్పుడు ఆర్సీబీ 4 వికెట్ల ఘనత మాత్రమే నమోదు చేశాడు.



# లక్నోపై ఆరువికెట్ల తేడాతో ఢిల్లీ జయకేతనం..



## అయుష్ పోరాటం వృథా

## లక్నోలో విజయవంతంగా లక్ష్యఛేదన..

## జేక్ ఫ్రేసర్ మెరుపు అర్ధ సెంచరీ

## కుల్దీప్ మాయతో లక్నో కుదేలు

**లక్నో :** ఐపీఎల్-17లో స్వల్ప లక్ష్యాలను కాపాడుకుంటూ వరుసగా మూడు విజయాలు దక్కించుకున్న లక్నో సూపర్ జెయింట్స్‌కు సొంత మైదానం లో ఢిల్లీ క్యాపిటల్స్ షాకిచ్చింది. లక్నో నిర్దేశించిన 168 పరుగుల లక్ష్యాన్ని 18.1 ఓవర్లలోనే ఛేదించింది. ఈ లీగ్‌లో తొలి మ్యాచ్ ఆడుతున్న యువ బ్యాటర్ జేక్ ఫ్రేసర్ (35 బంతుల్లో 55, 2 ఫోర్లు, 5 సిక్సర్లు), కెప్టెన్ రిషభ్ పంత్ (24 బంతుల్లో 41, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) రాణించడంతో ఆరు వికెట్ల తేడాతో లక్నోను ఓడించింది. తొలుత లక్నోను కుల్దీప్ యాదవ్ (3/20), ఖలీల్ (2/41) కట్టడి చేసినా అయుష్ బదోని (35 బంతుల్లో 55 నాటౌట్, 5 ఫోర్లు, 1 సిక్సర్) ఆదుకోవడంతో ఆ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 167 పరుగులు చేసింది. కుల్దీప్‌యాదవ్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

### ఖలీల్, కుల్దీప్ ధాటికి లక్నో కుదేలు

లక్నో ఇన్నింగ్స్ ఆరంభంలోనే నాలుగు బౌండరీలతో జోరు మీదున్న క్వింటన్ డికాక్ (19) ఖలీల్ అహ్మద్‌కు మూడో ఓవర్లో వికెట్ల ముందు దొరికిపోయాడు. తన మరుసటి ఓవర్లో ఖలీల్.. పడిక్కల్ (3)నూ అదే రీతిలో పెవిలియన్ పంపాడు. కుల్దీప్ రాకతో లక్నో ఇన్నింగ్స్ స్వరూపమే మారిపోయింది. ఏడో ఓవర్ వేసిన అతడు.. వరుస బంతుల్లో స్టోయినిస్ (8), పూరన్ (0)లను ఔట్ చేసి లక్నోకు ఒత్తిడిలోకి నెట్టాడు. అతడే వేసిన 9వ ఓవర్లో లక్నో సారథి రాహుల్.. పంత్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరా డు. దీపక్ హుడా (10) మళ్లీ నిరాశపరచగా కృనాల్ పాండ్యా (3)ను ముకేశ్ కుమార్ ఔట్ చేయడంతో లక్నో 94 పరుగులకే 7 వికెట్లు కోల్పోయింది.

### బదోని బాదుడు..

ఢిల్లీ బౌలర్ల విజృంభణతో 120 పరుగులు చేస్తే గొప్ప అనుకున్న లక్నో 167 పరుగులు చేసిందంటే దానికి కారణం బదోనినే. ఆరంభంలో నెమ్మదిగా ఆడిన బదోని 17వ ఓవర్ నుంచి గేర్ మార్చాడు. ఖలీల్ అహ్మద్ బౌలింగ్‌లో భారీ సిక్సర్ బాదిన అతడు.. 18వ ఓవర్లో రెండు బౌండరీలు సాధించి 31 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తిచేశాడు.

### ఢిల్లీ ధనాధన్..

ఛేదనలో ఢిల్లీకి మరోసారి శుభారంభం దక్కలేదు. గత రెండు మ్యాచ్‌లలో విఫలమైన వార్నర్ (8) మరోసారి నిరాశపరిచాడు. కానీ పృథ్వీ షా, జేక్ ఫ్రేసర్ మాత్రం బౌండరీలు, సిక్సర్లతో లక్నో బౌలర్లపై విరుచుకుపడ్డారు. నవీన్ ఉల్ హక్ బౌలింగ్‌లో రెండు, అర్షద్, కృనాల్ ఓవర్లలోనూ షా బంతిని బౌండరీ లైన్ దాటించాడు.

### ఫ్రేసర్.. నో ప్రెషర్

వార్నర్ ఔట్ అయ్యాక క్రీజులోకి వచ్చిన జేక్ ఫ్రేసర్ ఎదుర్కొన్న రెండో బంతినే సిక్సర్‌గా మలిచాడు. ఐపీఎల్‌లో తొలి మ్యాచ్ ఆడుతున్న ఈ ఆస్ట్రేలియా కుర్రాడు.. బ్యాటర్లకు పెద్దగా అనుకూలించని లక్నో పిచ్‌పై ధాటిగా ఆడాడు. కృనాల్ 13వ ఓవర్లో హ్యాట్రిక్ సిక్సర్లతో అలరించాడు. యశ్ ఠాకూర్ 14వ ఓవర్లో తొలి బంతికి బౌండరీ కొట్టిన అతడు.. రెండో బంతికి 3 పరుగులు తీసి 31 బంతుల్లోనే అర్ధ శతకం పూర్తిచేశాడు.

**సంక్షిప్త స్కోర్లు**

లక్నో : 20 ఓవర్లలో 167/7 (బదోని 55 నాటౌట్, రాహుల్ 39, కుల్దీప్ 3/20, ఖలీల్ 2/41).

ఢిల్లీ : 18.1 ఓవర్లలో 170/4 (ఫ్రేసర్ 55, పంత్ 41, బిష్ణోయ్ 2/25, నవీన్ 1/24)

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
13-04-2024


## సీబీఐ కస్టడీకి కవిత

(మొదటి పేజీ తరువాయి)..



సభ్యులను కలిసేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. కవిత భర్త అనిల్, పిల్లలు, తల్లి శోభారావు, సోద రులు కేటీఆర్, సంతోష్ రావు, పీఏ శరత్ కలిసేందుకు అనుమతి స్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. అనంతరం కవితను ఢిల్లీలోని సీబీఐ ప్రధాన కార్యాలయానికి తర లించారు. లిక్కర్ స్కాం మనీలాండరింగ్ కేసులో అరెస్టై జ్యుడీషి యల్ కస్టడీలో భాగంగా తీహార్ జైల్లో ఉన్న కవితను గురువారం మధ్యాహ్నం 12:15 నిమిషాలకు సీబీఐ అధికా రులు అరెస్ట్ చేశారు. శుక్రవారం ఉదయం 10:30 నిమిషాలకు కవితను రౌస్ అవెన్యూ సీబీఐ స్పెషల్ కోర్టులో హాజరుపరిచారు. కవితకు వ్యతిరేకంగా సహ నిందితులు ఇచ్చిన వాంగ్మూలాలు, వాట్సాప్ చాట్‌లు, ఇతర ఆధా రాలను కోర్టుకు సమర్పించారు. ఆధారాలపై సుమారు గంటన్నరకు పైగా వాదనలు సాగాయి. ఈ సందర్భంగా సీబీఐ తరపు సీనియర్ న్యాయవాది పంకజ్ కుమార్ వాదనలు వినిపిస్తూ లిక్కర్ స్కాంలో కవిత కింగ్ పిన్‌గా వ్యహరించారని ఆరోపించారు. సూత్రధారితో పాటు పాత్రధారిగా ఉన్నారని ఆరోపించారు. ఆప్ నేతలకు రూ.100 కోట్లను సమకూర్చడంతో పాటూ తమకు అనువుగా లిక్కర్ స్కాంను రూపొందించుకోవడంలో కవిత కీలక పాత్ర పోషించారన్నారు. ఈ కేసు దర్యాప్తులో ఇప్పటికే సహ నిందితుల వాంగ్మూలాలు నమోదు చేసినట్లు వివరించారు. అప్రూవర్లుగా మారిన వారితో పాటు కవిత సన్నిహితులు అభిషేక్ బోయినపల్లి, మాజీ ఆడిటర్ బుచ్చిబాబు, ఇతరులు కవిత పాత్రపై కీలక సమాచారం ఇచ్చారన్నారు. అయితే తాజా సమాచారంపై కవితను ప్రశ్నించగా ఆమె తప్పించుకునే సమాధానాలు ఇస్తున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. విచారణకు సహకరించడం లేదని, అందుకే ట్రయల్ కోర్టు అనుమతితో కవితను తీహార్ జైల్ కస్టడీలోనే అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అయితే తీహార్ జైల్లో కవితను ఈ నెల 6న సీబీఐ విచారించడం, సీబీఐ కవితను అరెస్ట్ చేయడంపై ఆమె తరపు న్యాయవాదులు విక్రమ్ చౌదరి వర్చువల్ మోడ్‌లో నితీష్ రాణా, మోహిత్ రావు కోర్టు హాల్ లో అభ్యంతరం తెలిపారు. సీబీఐ రిమాండ్ పై విచారణకు ముందు కవిత విచారణ, అరెస్ట్‌పై తాము దాఖలు చేసిన రెండు పిటిషన్లపై విచారణ చేపట్టాలని కోర్టును కోరారు. ఇందుకు అనుమతించిన స్పెషల్ జడ్జ్ కావేరి బవేజా మధ్యాహ్నం 2 గంటలకు విచారణను వాయిదా వేశారు. అనంతరం 2 గంటలకు విచారణ ప్రారంభం కాగా ప్రతివాది అయిన కవిత, ఆమె తరపు న్యాయవాదులైన తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సీబీఐ అక్రమంగా వ్యవహరించిందని విక్రమ్ చౌదరి వాదనలు వినిపించారు. మరోవైపు సీబీఐ రిమాండ్‌పై కూడా విచారణ ముగించిన స్పెషల్ జడ్జ్ తీర్పు రిజర్వ్ చేశారు. సాయంత్రం 4:10 నిమిషాలకు కవితను సీబీఐ కస్టడీకి అప్పగిస్తున్నట్లు ఉత్తర్వులు విడుదల చేశారు.

### కేసే తప్పయితే చెప్పేదేముంది : కవిత

లిక్కర్ కేసే తప్పయితే.. ఇంకా సీబీఐ గురించి చెప్పేది ఏముందని కవిత అన్నారు. కోర్టు హాల్ నుంచి బయటకు వస్తున్న సమయంలో మీడియా వేసిన ప్రశ్నలకు స్పందించారు. సీబీఐ మళ్లీ అవే ప్రశ్నలు అడుగుతుంది. కొత్తగా చెప్పేది ఏమీ లేదు. సీబీఐది వృధా ప్రయాస. సీబీఐ చేస్తోంది తప్పు.. అని అన్నారు.

## విజయ్ దేవర కొండతో నటించనున్న మమిత బైజు



**హైదరాబాద్:** మలయాళంలో ప్రేమలు మూవీ బంపర్ హిట్ కొట్టింది. ఈ చిత్రాని తెలుగులో కూడా విడుదల చేశారు. టాలీవుడ్ ప్రేక్షకులు ఈ సినిమాను ఆదరించడంతో సూపర్ హిట్ గా నిలిచింది. ఈ మూవీలో మమిత బైజు తన నటనతో పేరు ప్రఖ్యాతాలు సంపాదించుకుంది. ఈ అమ్మడు ఎవరు అంటూ సోషల్ మీడియాలో నెటిజన్లు సెర్చ్ చేస్తున్నారు. మమితకు టాలీవుడ్ వరసగా ఆఫర్స్ వస్తున్నాయి. ఇప్పటికే టాలీవుడ్ లో కృతి శెట్టి, శ్రీలీల ఓవర్ నైట్ లో మంచి క్రేజ్ తెచ్చుకొని ఆఫర్స్ ముందు వరసలో ఉన్నారు. బైజు వీళ్లను వెనక్కి నెట్టేసి ముందుకు వచ్చేస్తోంది. రౌడీ హీరో విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తున్న సినిమాలో మమిత బైజును హీరోయిన్ గా తీసుకున్నట్టు సమాచారం. విజయ్ దేవరకొండ నటించి ఫ్యామిలీ స్టార్ సినిమా లో విడుదలై మంచి టాక్ తో దూసుకపోతుంది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో విజయ్ హీరోగా నటిస్తున్నాడు. ఈ సినిమాలో విజయ్ పోలీస్ ఆఫీసర్ గా నటిస్తున్నాడు. ఈ సినిమాలో విజయ్ కు తోడుగా శ్రీలీలను ఎంపిక చేశారు. డేట్స్ అడ్జెస్ట్ కాకపోవడంతో ఆమె స్థానంలో మమిత బైజును తీసుకునే అవకాశం ఉంది. దీనిపై క్లారిటీ రానుంది.

# కాంగ్రెస్‌లో మరకలున్న లీడర్ల వలసలు..చేరికలు..

- 2009లో భువనగిరి ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విజయం
- 2014లో టిఆర్ఎస్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్
- 2019లో కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విజయం
- మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ జెండా మోసిన నాయకులు పదవులు రాక దగాకు గురవుతూ దూరం దూరం..
- కనీసం 10 ఓట్లు వేయించలేని చోటామోటా నాయకుల పట్ల ఎమ్మెల్యేలు సానుకూలం
- క్రోధినామ సంవత్సరంలో జరుగు పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి అటు ఇటు.. ఇటు అటు పాత చరిత్ర రిపీట్ అవుతుందా?
- అయోమయంలో మూడు ప్రధాన పార్టీ నాయకత్వం..
- పోటీపడుతున్న కుర్మ యాదవ్, గౌడ సమాజం, పుంజుకుంటున్న బీసీ నినాదం
- అగ్రవర్ణాల వ్యూహాలు ఫలించేనా...! తమ అభ్యర్థిని గెలిపించుకునేనా!




టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా

తెలంగాణ రాజకీయాలలో ఉమ్మడి నల్గొండ జిల్లా రాజకీయాల కు రాష్ట్రంలోనే ఒక గుర్తింపు ఉండేది. 1952 నుండి 2008 వరకు లేని భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం జాతీయ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జరిగిన పార్లమెంటు నియో జకవర్గాల ఏర్పాట్లు భాగంగా 2009లో ఏర్పడింది. నాటినుండి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక స్థానాన్ని కోమటిరెడ్డి బ్రదర్స్ ఏర్పాటు చేసుకొని వరుస విజయాలను నమోదు చేసుకున్నారు. 1969లో అంతరించిపోయిన ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని 1998-99 లో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం కేంద్రం ఊపిరి పోసింది. అంచలంచెలుగా ఆ ఉద్యమం 2000-2001 ఒకటిలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించి 2014లో ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు నాంది పలికింది. దశాబ్దకాల తెలంగాణ రాష్ట్రంపై ప్రభుత్వ పాలనలో ఎన్నో పోరాటాలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ క్యాడర్ శ్రమ ఫలితంగా రాష్ట్ర ప్రజలు అధికార మార్పు కోరుకోవడం తో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. టిఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారాన్ని అనుభవించిన అవినీతి మరకలు కలిగిన నేతలు, వారి స్వార్థ ప్రయోజనాల కోసం, మళ్లీ అధికార ధర్మం కోసం కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకునేందుకు సిద్ధమవుతున్న ఫిరాయింపుదారుల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వారు వారి అనుయాయుల ద్వారా అడగడమే తరువాయి కండువాలు కప్పుకోవడం పట్ల గత మూడున్నర దశాబ్దాలుగా పార్టీ కోసం చెమట వచ్చిన కాంగ్రెస్ సీనియర్ నేతలు పెదవులు విరుస్తున్నారు. పార్టీలో వస్తున్న వలసదారులు మళ్లీ అధికారం కోసం పార్టీలు మార్చి పల్టీ రాములుగా మారనే నమ్మకమేంటని కాంగ్రెస్ జెండా మోసిన నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో జరగబోవు భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం లోని ఏడు నియోజకవర్గాలలో 2009 నుండి 2019 వరకు జరిగిన ఎన్నికల్లో అధికారంలో ఉన్న పార్టీ అభ్యర్థికి బదులు ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి ఎంపిగా గెలిచిన చరిత్ర గుర్తుచేస్తుంది. 2009లో జరిగిన భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా సిపిఐఎం అభ్యర్థి నోముల నర్సయ్య విజయం సాధించి రికార్డు నెలకొల్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం 2014లో జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థిగా డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై స్వల్ప మెజార్టీతో విజయం సాధించారు. అనంతరం 2019లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి టిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పై విజయం సాధించి భౌనికి రి పార్లమెంట్ సెగ్మెంట్లోని ఏడు నియోజకవర్గాలలో కోమటిరెడ్డి బ్రదర్స్ ముద్రను వేయించుకోగలరు. 2023-24 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజకవర్గంలో టిఆర్ఎస్ అభ్యర్థి పైల్ల రాజేశ్వర్ రెడ్డి విజయం సాధించగా భువనగిరిలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నంలో మల్ రెడ్డి రంగారెడ్డి, మునుగోడు లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నకిరేకల్ లో వేముల వీరేశం, ఆలేరులో బీర్ల ఐలయ్య, తుంగతుర్తిలో మందుల సామెల్‌లు కాంగ్రెస్ అభ్యర్థులుగా రికార్డ్ స్థాయిలో గెలుపొందారు.

2009 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో టిడిపి హవా ఉన్నప్పటికీ నల్గొండ నుండి భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం ప్యారాచూట్ నాయకుడిగా వచ్చి విజయం సాధించిన ఆయన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం 2014లో జరిగిన భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో కలిగి ఉన్న అసెంబ్లీ నియోజక వర్గాలలోని 7 స్థానాలలో టిఆర్ఎస్ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా క్లీన్ స్వీప్ విజయాలను నమోదు చేసుకున్నారు. అదే సంవత్సరం భువనగిరి పార్లమెంట్ స్థానానికి జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, కాంగ్రెస్ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డిని ఓడించి విజయం సాధించారు. తదనంతరం 7 డిసెంబర్ 2018 తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ, తెలంగాణ జన సమితి పార్టీ, సిపిఐ పార్టీలో కలిసి బరిలో దిగిన విషయం తెలిసిందే. భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలో కలిగి ఉన్న నియోజక వర్గాలలోనీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి టిఆర్ఎస్ అభ్యర్థి ఎం.కిషన్ రెడ్డి, భువనగిరి నియోజకవర్గం నుండి పైల్ల శేఖర్ రెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గం నుండి గాదరి కిషోర్, ఆలేరు నియోజకవర్గం నుండి గొంగిడి సునీత, జనగాం నియోజకవర్గం నుండి ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి లు టిఆర్ఎస్ అభ్యర్థులుగా విజయం సాధించగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా మునుగోడు నియోజకవర్గం నుండి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నకిరేకల్ ఎస్సీ నియోజకవర్గం నుండి చిరుమర్తి లింగయ్య విజయం సాధించారు. సెగ్మెంట్లోని ఏడు నియోజకవర్గాలలో టిఆర్ఎస్ పార్టీ మెజార్టీ స్థానాలను గెలుచుకున్నప్పటికీ 2019 జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పై కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విజయం సాధించారు. ఈ నేపథ్యంలో జరగబోవు పార్లమెంట్ ఎన్నికల్లో అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి వూపు మీదున్న కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ నుండి తమ పార్టీ అభ్యర్థిని ప్రకటించేందుకు నానా తంటాలు పడ్డ విషయం తెలిసిందే. ఎట్టకేలకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అభ్యర్థి అయిన చామల కిరణ్ కుమార్ రెడ్డి పేరును ప్రకటించారు. అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థిగా క్యామ మల్లేష్ పేరును ప్రకటించింది. అదేవిధంగా భారతీయ జనతా పార్టీ అందరికన్నా ముందస్తుగా మునుగోడు ఎన్నికల సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపిలో తీర్థం పుచ్చుకున్న డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పేరు ప్రకటించి బీసీ కార్డును విసిరింది. అదేవిధంగా సిపిఐఎం పార్టీ కూడా ఎండి జాంగీర్ నియోజకవర్గాలలో ప్రచారం ప్రారంభించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బరిలో దిగే అభ్యర్థులు తమ తమ నామినేషన్లను ఈనెల 18 నుండి నమోదు చేసుకోవాల్సి ఉంటుందని యాదాద్రి భువనగిరి జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండకే ప్రకటించిన విషయం తెలిసింది. ఈ నేపథ్యంలో జరుగుతున్న ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గౌడ సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ బూర నరసయ్య గౌడ్‌ను అభ్యర్థిగా బరిలోదించగా, టిఆర్ఎస్ పార్టీ గొల్ల కురుమల బీసీ సామాజిక వర్గాలకు చెందిన క్యామ మల్లేష్ ను అభ్యర్థిగా ప్రకటించిన విషయం తెలిసిందే. గతంలో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో రెండు పర్యాయాలు అధికార పార్టీ అత్యధిక ఎమ్మెల్యే స్థానాలను గెలుచుకున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రెండు సార్లు ఎంపీ గా విజయం సాధించారు. అదేవిధంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్ లోని ఏడు స్థానాల్లో ఆరు స్థానాలు కాంగ్రెస్ పార్టీ ఒక్క స్థానం టిఆర్ఎస్ పార్టీ సాధించినప్పటికీ గతంలో జరిగిన ఫలితాలే రిపీట్ అవుతాయా అన్న అనుమానాలను భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గాల ఓటర్లు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ, ప్రస్తుత మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఏ మేరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించి పెట్టడంలో అసంతృప్తిలో ఉన్న, పదవులు రాక కుట్టిమిట్టాడుతున్న సీనియర్ మోస్ట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో ఏ ఒక్క బిసి సీనియర్ నాయకులు రాలేదని, ఆలేరు చెందిన మహిళా నాయకురాలు గతంలో ఎంఎల్ పార్టీలో పనిచేస్తూ, తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకుడైన మోత్కుపల్లి నర్సిం హులు శిష్యరికంలో తెలుగుదేశం పార్టీలో చేరి, అనంతరం టిఆర్ఎస్ పార్టీలో, అనంతరం ప్రజారాజ్యం పార్టీ, తదనంతరం భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధిగా పనిచేసిన ఆమె అమెరికాలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకొని ఏకంగా నామినేటెడ్ పదవులు పొందినారని, అయితే గత 30 సంవత్స రాలుగా కాంగ్రెస్ జెండా మోసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఈ నేపథ్యంలో జరగ౼బోయే ఎన్నికల్లో ఏ మేరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం లో పాలు పంచుకుంటారో లేక భువనగిరి పార్లమెంట్ పరిధిలో బీసీ నినాదం బలపడితే ఫలితాలు తారు మారయ్యే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

## 'పుష్ప 2 ది రూల్' టీజర్‌తో పూనకాలు

ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా 'పుష్ప 2 ది రూల్'. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. అల్లు అర్జున్ పుట్టిన రోజు సందర్భంగా మేకర్స్ ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. ఈ టీజర్ అందరికీ పూనకాలు తెప్పిస్తోంది. ఈ టీజర్‌లో అల్లు అర్జున్ గంగమ్మ జాతర గెటప్‌లో వీర మాస్ అవతార్‌లో కనిపించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇంతకు ముందు టాలీవుడ్ లో ఏ హీరో కనిపించని విధంగా ఊర మాస్ అవతార్‌లో కనిపించి సినిమాపై అంచనాలను అమాంతంగా పెంచేశారు. ఇందులో అల్లు అర్జున్ చీరకట్టి కాలు వెనక్కి మడిచి పైట కొంగుని అందుకున్న తీరు చూస్తుంటే సినిమా అస్సలు తగ్గేదేలే అన్నట్లుగా ఉండబోతుందనే హింట్‌ని ఇచ్చేస్తోంది. ఇందులో అల్లు అర్జున్ లుక్, దేవిశ్రీ ప్రసాద్ బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ ప్రపంచ సినీ ప్రేక్షకులంతా మరోసారి పుష్పరాజ్ గురించి మాట్లాడుకునేలా చేస్తోంది. ఈ సినిమాలో అల్లు అర్జున్ విశ్వరూపం చూడబోతున్నారనేది ఈ టీజర్‌తో మరోసారి సుస్పష్టమైంది. ఇక ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.



PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948789066